గణనీయంగా పడిపోతున్న
# విద్యార్థుల సంఖ్య



గందరగోళానికి గురవుతున్న అధ్యాపక బృందం
గుర్తుప్పగించి చూస్తున్న జిల్లా అధికార యంత్రాంగం

16లో...

## చెరువులో ఈతకు వెళ్లి ఇద్దరు చిన్నారుల మృతి

2లో





# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 23, మే 2024 | 16 పేజీలు




# బోనస్‌పై ప్రతిపక్షాలు గుర్రు



- దొడ్డు వడ్లకు బోనస్ ఇచ్చేంత వరకు పోరాడుతాం
- ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయి అంటున్న కాంగ్రెస్
- సన్న వడ్లతో బోనస్ ప్రక్రియను ప్రారంభిస్తున్నామని స్పష్టీకరణ
- బోనస్‌ను ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో వాడుకుంటున్న ప్రతిపక్షాలు

ప్రభాతవార్త, సూర్యాపేట: ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార పర్వం ముగియ వస్తుంది. ఈ నెల 25 సాయంత్రానికి ప్రచారం ముగియ నుండడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పొలిటికల్ హీట్ పెరుగుతుంది. ప్రచారం ముగిసేందుకు మరో మూడు రోజులు గడువు ఉండడంతో వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేసి పట్టభద్రులను ఆకర్షించేలా ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయలు ఇస్తామని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించడంతో ప్రతిపక్షాలు గురు మంటున్నాయి. ఈ నెల 20న జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయము తీసుకున్నప్పటినుంచి ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజెపి పార్టీల నాయకులు అధికార కాంగ్రెస్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లను సాగు చేస్తున్న క్రమంలో సన్న వడ్లకు బోనస్ ప్రకటించి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మరోసారి మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రులు విమర్శిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బోనస్ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

వివరాలు 2వ పేజీలో...




- స్థానిక ఎన్నికలపై వేడెక్కుతున్న పల్లెలు..
- ఊహాలోకంలో ఆశావహులు..

# ఇక పల్లె పోరు..

బీబీనగర్, ప్రభాతవార్త : భువనగిరి లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్ల తీర్పు ఈవీఎంలల్లో పదిలమైంది. నియోజవకర్గాల్లో ప్రశాంతంగా ఎన్నికల తంతు పూర్తవడంతో యంత్రాంతమంతా ఊపిరి పీల్చుకుంది. ఇదే సమయంలో నాయకులు, అధికారులు స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారిస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని, అందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో గ్రామ, మండల స్థాయిల్లో కష్టపడిన ఆయా పార్టీల నాయకులు ఇప్పుడు తమ లక్ష్యమంతా స్థానిక సంస్థల్లో పోటీ చేయడమే అని స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో సర్పంచుకు పోటీ చేసే విషయంలో ఈ సారి గట్టి పోటీ కనబడుతుంది. మూడు ప్రధాన పార్టీల మద్దతు, స్వతంత్రంగా బరిలో నిలవాలనుకునే వారు ఆశల లోకంలో విహరిస్తున్నారు.

2వ పేజీలో...

గ్రామాల్లోకి చేరుతున్న నకిలీ పత్తి విత్తనాలు



నకిలీ విత్తనాలపై...

# నజరేదీ...?

నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త: వాన కాలం సీజనన సమీపిస్తుండడంతో మళ్లీ ఈ సారి కూడా నకిలీ పత్తివిత్తనాల జోరు కనిపిస్తోంది. దళారులు ముందు చూపుతో రహస్యంగా నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టేందుకు ప్రణాళిక చేస్తున్నారు. జిల్లాలో సాగయ్యే పత్తిపంట సాగులో 30 నుంచి 40 శాతం బీటీ - 3 (చోర్ బీటీ) విత్తనాలే కావడం గమనార్హం. ప్రతి ఏటా జిల్లాలో సీజనకు ముందు నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం, కేసులు నమోదు చేయడం పరిపాటిగానే మారుతుంది. జిల్లాలో 6.70 వేల పత్తి సాగు విస్తీర్ణం...గత సంవత్సరం వానాకాలంలో రైతులు 5.53 వేల ఎకరాల్లో పత్తి గంట పండించగా ఈ సంవత్సరం జిల్లాలో 6.70 వేల ఎకరాల్లో రైతులు విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేసే అవకాశం ఉంది.

2లో...

# బోనస్‌పై ప్రతిపక్షాలు గుర్రు

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ ప్రభుత్వము రైతుల సంక్షేమానికి పాటు పడిందని కాంగ్రెస్ ప్రభుత్వము రైతులను మోసం చేస్తుందని ఆరోపిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, హుజూర్‌నగర్, హాలియా, నల్లగొండలో ఈ నెల 21న జరిగిన పట్టభద్రుల సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. మరో మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కూడా పలు ప్రచార సభలో ఈ అంశాన్ని ప్రచారం చేయడంతో పాటు తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో తెలిపారు. దొడ్డు వడ్లకు బోనస్ ఇచ్చేంతవరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సైతం బోనస్ ఇస్తామని ప్రకటించి ప్రస్తుతము కంటి తుడుపు చర్యగా సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ప్రకటించటం ఎంత మేరకు సమంజసం అంటున్నారు. సన్న వడ్లపై సర్కారు సన్నాయి నొక్కులు నొక్కు తోందన్నారు. యాసంగిలో రైతులు సన్న వడ్లు సాగు చేయలేదని వక్కువ శాతం దొడ్డు ఒడ్లు సాగు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది రైతులను మోసం చేయడం కాదా అని వారు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో దిగుబడి అయ్యే వరి ధాన్యానికి బోనస్ ఇవ్వడానికి ఆరు కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. సన్న వడ్లకు బోనస్ ఇస్తే ప్రస్తుతము కేవలం 500 కోట్లు సరిపోతాయి. ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వము సన్న వడ్లకు బోనస్ ఇచ్చేందుకు నిర్ణయించి రైతులను మరోసారి మోసం చేసిందని ప్రతిపక్ష నేతలు విమర్శిస్తున్నారు. బోనసు, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతుబంధు తదితర హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వము విఫలమైందని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభల్లో బీఆర్ఎస్ నేతలు విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. మరోవైపు బీజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బీజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి, పార్టీ నేతలు ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను ఎన్నికల ప్రచారంలో ఆయుధంగా వాడుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే ప్రయత్నాలకు తెర లేపారు. కరువు, రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వము విఫలమైందని విమర్శిస్తున్నారు. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది. మాటలు కోటలు దాటుతున్నాయి. మాయా పార్టీల నేతల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధాన్ని విద్యావంతులు, మేధావులు, రాజకీయ విశ్లేషకులు నిశితంగా పరిశీలిస్తున్నారు. ఇది ఇలా ఉండగా 500 రూపాయలు బోనస్ ప్రకటించడం నిరసిస్తూ పలుచోట్ల రైతులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నెల 21న సూర్యాపేటలో రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సంగతి తెలిసిందే. మరి కొన్ని చోట్ల నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దొడ్డు వడ్లకు బోనస్ ఇచ్చేంతవరకు ఆందోళనలను చేపడతామని బీఆర్ఎస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆ పార్టీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించే పనిలో నిమగ్నమైంది. ఇది ఇలా ఉండగా ప్రతిపక్షాలు చేస్తున్నది అసత్య ప్రచారమని, పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ మంత్రులు అంటున్నారు. ప్రస్తుతము సన్న వడ్లతో బోనస్ ప్రక్రియను ప్రారంభించామని ఆ తర్వాత కూడా ఈ ప్రక్రియను కొనసాగిస్తామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ బోనస్ ఇచ్చే కార్యక్రమం కొనసాగుతుందని ప్రతిపక్షాలు ఈ అంశాన్ని రాజకీయం చేయవద్దని ఆయన సూచించారు. ప్రక్రియను ప్రారంభించామో లేదో పూర్తిస్థాయిలో తెలుసుకోకముందే ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టించే చర్యలకు ప్రతిపక్షాలు పాల్పడటం అన్యాయమని అధికార పార్టీ మంత్రులు అంటున్నారు. అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని, రైతుల అంశాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేసి లబ్ధి పొందేందుకు చేస్తున్న ప్రయతఌలను ప్రజలంతా గమనిస్తున్నారని కాంగ్రెస్ మంత్రులు అంటున్నారు. బోనస్ అంటే తెలియని వాళ్ళు సైతం మాట్లాడటం విడ్డూరంగా ఉందంటున్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొడుతున్నారు. అకాల వర్షాలకు తడిసిన, మొలకెత్తిన ధాన్యానికి మద్దతు ధర కల్పించి కొనుగోలు చేసుకున్న విషయాన్ని కాంగ్రెస్ మంత్రులు గుర్తు చేస్తున్నారు. రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడిన బీఆర్ఎస్ నేడు రైతుల గురించి మాట్లాడటం దయాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అకాల వర్షాలకు పంట నష్టం వాటిల్లగా పరిహారం కూడా అందజేస్తున్న విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తు చేస్తున్నారు. గత ప్రభుత్వము రైతులకు ఎంత మాత్రం నష్టపరిహారము అందించకపోగా, తడిసిన ధాన్యాని మద్దతు ధర ఇవ్వకపోగా, కొనుగోలు చేయలేదని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు. ఎన్నికల కోడ్ పూర్తవగానే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తే చేస్తామని కాంగ్రెస్ మంత్రులు స్పష్టం చేస్తున్నారు. ప్రతిపక్షాల నేతల అబద్ధపు మాటలను, అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికి సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రభుత్వము ప్రకటించగా ప్రతిపక్షాలు మాత్రం మరింత రాద్ధాంతం చేసేందుకు కంకణం కట్టుకున్నాయి.

## చెరువులో ఈతకు వెళ్లి ఇద్దరు చిన్నారుల మృతి




**మిర్యాలగూడ, మే 22 ప్రభాతవార్త :** దామరచర్ల మండలంలోని చెరువులో ఈతకు వెళ్లి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ పల్నాడు ప్రాంతానికి చెందిన ఇళ్ల నాగరాజు, సౌజన్య దంపతులు బ్రతుకుదెరువు కోసం దామరచర్ల మండలకేంద్రానికి దశాబ్ధకాలం క్రిత వచ్చి ఇక్కడే స్థిపడ్డారు. వారికి ఇరువు కుమారులు, గురువారం దామరచర్లలో ముత్యాలమ్మ జాతర పర్వదినం ఉండడంతో పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరంకు చెందిన తోడల్లుడు పెద్దిశెట్టి నరేంద్ర కుటుంబాన్ని ఆహ్వానించారు. కుటుంబ సభ్యులు పండుగ ఏర్పాట్ల హడావుడిలో ఉండగా చిన్నారులు ధనుష్(11), స్వాతిక్(08) ఇరువురు ఈత సరదాతో గ్రామ శివారులోని నాగుల చెరువు ప్రాంతానికి వెళ్లారు. కొంతమంది పిల్లలతో కలిసి దామరచర్ల గ్రామ శివారులోని నాగుల్ చెరువు వద్దకు ఈతకు వెళ్లారు. సాన్నం చేయడానికి నీటిలో దిగారు. ఈ ఇద్దరు చిన్నారులకు ఈత రాకపోవడంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. అక్కడ ఉన్న స్థానికులు ఇద్దరినీ కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. అప్పటికే ఆ చిన్నారులలో ధనుష్ మృతి చెందగా, కొన ఊపిరితో ఉన్న సాత్విక్‌ను చికిత్స నిమిత్తం మిర్యాలగూడలోని బాలాజీ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తండ్రి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు.




స్వాతిక్, నాగ ధనుష్
ఫైల్‌ఫోటోస్

### గ్రామంలో విషాదఛాయలు..

దామరచర్ల గ్రామంలో ముత్యాలమ్మ జాతర జరుగుతుండగా ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. చిన్నారుల మృతితో బాధితులు విలపిస్తున్న తీరు పలువురిని కంటతడిపెట్టించింది. పండుగ సరదాలో పాల్గొనేందుకు రాష్ట్రం దాటి వచ్చి కుమారున్ని ఓల్పోయామంటూ సాత్విక్ తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు కలచివేసింది.

# ఇక పల్లె పోరు..

మొదటి పేజీ తరువాయి

గతంలో పోటీ చేసి ఓడిపోయిన వారితో పాటు కొత్త వాళ్లు ఈ పదవిపై కన్నేస్తున్నారు. ఇందుకోసం ఏ పార్టీ మద్దతు ఉంటే తమకు లాభం.. ఉంటుందనే విషయాలపై ఇప్పటికే అంచనాకు వచ్చి మొన్నటి ఎన్నికలోల కొందరు పార్టీలు మారారు. ఎంపీ ఎన్నికల ఫలితాల తరువాత పార్టీల మార్పు కొనసాగే అవకాశాలున్నట్లు కూడా తెలుస్తోంది. ఎంపిటిసి, జెడ్పీటిసి ఎన్నికలకు పార్టీల బీ-ఫారాలు అవసరం ఉండటంతో కొందరు నాయకులు ఇప్పటి నుంచే తమ పార్టీ ముఖ్యులను ఎమ్మెల్యేను కలుస్తూ శాసన సభ, లోక్‌సభ ఎన్నికల్లో తాము కష్టపడిన తీరును వివరిస్తూ మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపైనే అందరి చూపు మల్లడంతో రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపడం, రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడమే తరువాయి అన్నట్లు గ్రామాల్లో పరిస్థితి నెలకొంది. పంచాయతీ అధికారులు గతంలో చేపట్టిన అవసరమైన సమాచారాన్ని సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. పోలింగ్ కేంద్రాల విషయంలో కొంత స్పష్టత రావాల్సి ఉంది.

### కోడ్ ముగిసిన తర్వాత..

జూన్ 4వ తేదీన వెలువడే లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్నికల కోడ్ ముగియనుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కూడా లోక్‌సభ ఎన్నికల తరువాత స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తామని ప్రకటన చేసింది. ఇతే జరిగితే వచ్చే మూడు నెలల పాటు ఊరూరా కోలాహలమే కన్పించనుంది. ఇప్పటికే గ్రామ పంచాయతీ సర్పంచు పదవి కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతంది. మొదటి సర్పంచు ఎన్కిలను నిర్వహించాలిసన వస్తే యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగదర్ మండల వ్యాప్తంగా 34 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. తరువాత ఎంపిటిసి, జెడ్పీటిసి ఎన్నికలు జరిపే అవకాశముంది. రిజర్వేషన్లపై నాయకులు మల్లుగుల్లాలు పడుతున్నారు. ఇప్పుడున్న రిజర్వేషన్లు ఇస్తారా..! లేదా మారుతాయా అనేది కూడా చర్చ జరుగుతుంది.

### పలకరింపులు.. మర్యాదలు..

గ్రామాల్లో ఇప్పటికే అశావాహులు ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి పలకరింపులు, మర్యాదలు, వరసలు కలుపుతున్నారు. పెళ్లి, ఇతర వేడుకలకు హాజరు అవుతున్నారు. వాట్సాప్, స్టేటస్‌ల్లో ప్రతి ఒక్కరి పెళ్లి, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుసుకుని మరీ పెట్టుకుంటూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. గతంలో పలకరించని వారు కూడా ఇప్పుడు తమ వంతుగా వ్యక్తిగతంగా ప్రచారాలు చేసుకుంటూ సర్పంచ్, జెడ్పీటిసి, ఎంపిటిసిలుగా అవకాశం ఇవ్వాలని వేడుకుంటున్నారని తెలుస్తుంది. దీంతో పల్లెల్లో పల్లెపోరుకు నోటిఫికేషన్ వేయకముందే ప్రచారాలతో వేడుక్కిపోతుంది.

# నకిలీ విత్తనాలపై... నజరేదీ...?

మొదటి పేజీ తరువాయి

జిల్లాలో తొలకరి వర్షాలకే పత్తి, వరి, సోయాబీన్ పంటలను వేస్తారు. ఈ నెల చివరిలో తొలకరి వర్షాలు కురిస్తే విత్తేందుకు ఎరువులు, విత్తనాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ యేడు సకాలంలోనే సంవృద్ధిగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించడంతో రైతులు వానాకాల పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఈ ఏడు వర్షాధారంగా పండించే పత్తి పంటకు మద్దతు ధర భారీగా పెరుగడం ఆశించిన స్థాయిలో దిగుబడులు రావడం, ప్రభుత్వం ఈ పంటను ప్రోత్సహించడంతో ఎక్కువ మంది రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే దెబ్బతినడంతో పాటు రైతులకు అన్ని రకాల నష్టం కలిగించే బీటీ - 3 పత్తి విత్తనాలపై ప్రభుత్వం విషేధం విధించినా రైతులు మాత్రం సాగు చేసేందుకే మొగ్గు చూపుతున్నారు. ఇదే అదునుగా దళారులు గుట్టు చప్పుడు కాకుండా. అమ్మేందుకు సిద్ధమవుతున్నారు.

**ముందు చూపు లేని అధికారులు**

నకిలీ విత్తనాల సరఫరాను అరికట్టేందుకు అధికారులకు ముందు చూపు కరువవుతుంది. చేతులు కాలిన తర్వాత ఆకులు ఆకులు పట్టుకున్న చందంగా వ్యవసాయ శాఖ అధికారుల తీరు కనిపిస్తుంది. వానాకాల సీజన్ దగ్గర పడడంతో వ్యాపారులు, రైతులు విత్తనాలు, ఎరువులపై దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు వ్యాపారులు గుట్టుచప్పుడుకాకుండా నకిలీ విత్తనాలను రైతులకు అంట గట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతీ ఏటా జిల్లాలో నకిలీ విత్తనాల దందా వెలుగు చూస్తూనే ఉంది. అయినా అధికారులు కట్టడి చేసేందుకు చర్యలు చేపట్టడం లేదు. పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు సమయన్వయన్వయంతో టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి జిల్లా సరిహద్దులు, ఫర్టిలైజర్ దుకాణాలపై ప్రత్యేక దృష్టిని సారించాల్సి ఉంది.

**బీటీ - 3 పైనే ఆసక్తి...**

నిషేధిత బీటీ -3 పత్తి విత్తనాల పైననే రైతులకు ఆసక్తి చూపుతున్నారు. ఎందుకంటే కలుపు నివారణ లేకుండా పంట దిగుబడులు చేతికి వచ్చే అవకాశం ఉన్న బీటీ - 3 కోసం ఆసక్తి చూపుతున్నారు. కొన్నేళ్లుగా ఈ విత్తనాలను ప్రభుత్వం నిషేధించిన అమ్మకాలు మాత్రం కొనసాగుతున్నాయి. డిమాండ్‌కు అనుగుణంగా వ్యాపారులు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వీటిని విక్రయించేందుకు కొందరు వ్యాపారులు గ్రామాల్లో ప్రతినిధులను నియమించుకొని వారి ద్వారా రైతులకు అందజేస్తున్నారు. ఏజెంట్లకు ఎంతో కొంత కమీషన్ ఆశచూపుతూ విక్రయాలు పెంచుకుంటున్నారు. 750 గ్రాముల బీటీ - 3 పత్తి విత్తన ప్యాకెట్ ధర డిమాండ్‌కు అనుగుణంగా రూ. 800 నుంచి రూ. 1200 వరకు అమ్ముతున్నారు. ఇప్పటికే కొంతమంది రైతుల వద్దకు బీటీ -3 విత్తనాలు చేరడంతో విత్తేందుకు సిద్ధమవుతున్నారు. తొలకరి వర్షాలు కురవగానే సాగుకు సన్నద్ధమవుతున్నారు. రైతుల డిమాండ్‌ను బట్టి ఆయా గ్రామాల్లో నకిలీ విత్తనాలను నిల్వ చేస్తున్నట్లు తెలుస్తోంది.

**రహస్యంగా దిగుమతి...**

వ్యాపారులు నిషేధిత పత్తి విత్తనాలను గుట్టుచప్పుడు కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి బీటీ -3 విత్తనాలు జిల్లాకు సరఫరా అవుతున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా తదితర ప్రాంతాల నుంచి భారీగా తరలిస్తున్నట్లు సమాచారం, గతంలో తరలించినవేనని అధికారులు పేర్కొంటున్నారు. వ్యాపారులు అదును చూసి వివిధ మార్గాలలో సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. స్థానికంగా నిల్వ చేసుకున్న పత్తి విత్తనాలను రహస్యంగా ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లలో గ్రామాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు మాత్రం అప్రమత్తమైనట్లు కనిపించడం లేదు.

పకడ్బందీ చర్యలు

**శ్రవణ్ కుమార్ జిల్లా వ్యవసాయ అధికారి**

అనుమతి లేని పత్తి విత్తనాలను నిరోధించేందుకు పకడ్బందీ చర్యలకు పూనుకుంటున్నాము. జనటికల్ ఇంజనీరింగ్ అప్రూవల్ కమిటీ నిర్ణయించిన విత్తన రకాలను మాత్రమే.. అనుమతించిన డీలర్లు విక్రయించే విధంగా పటిష్ట చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ ప్రణాళిక రూపొందించింది. అన్ని రకాల లైసెన్స్‌లు, అనుమతులు కలిగిన డీలర్లతో సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసి..ఆయా డీలర్లుకు విత్తన విక్రయాలపై తగిన సలహాలు, సూచనలు కూడా ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే విత్తన చట్టాన్ని ప్రయోగించాలని, ఎంతటి వారినైనా ఉపేక్షించొద్దని జిల్లా వ్యవసాయ శాఖ నుంచి కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. అనుమతి పొందిన నాణ్యమైన విత్తనాలను విక్రయించే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం విత్తన విక్రయాలపై అన్ని స్థాయిల్లో తనిఖీ బృందాలు ఉంటాయి. అక్రమ, నకిలీ విత్తనాలు విక్రయించినట్లు గుర్తిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. రైతులకు విత్తన విక్రయాల్లో అనుమానాలు తలెత్తినట్లయితే వెంటనే వనయవసాయాధికారులకు సమాచారం ఇవ్వాలి. వ్యవసాయ శాఖ సూచనల మేరకు మాత్రమే రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలి.

# నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి

**: స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ఐతగోని రాఘవేంద్రగౌడ్**

*చౌటుప్పల్, మే 22 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్లుగా పట్టి పీడిస్తున్న నిరుద్యోగ సమస్యకు పరిష్కారం కావాలంటే నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఒక్క సారి అవకాశం ఇచ్చి గెలిపించాలని ఐతగోని రాఘవేంద్రగౌడ్ అన్నారు. చౌటుప్పల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవకాశవాదంగా ఉద్యోగాల పేరుతో రాజకీయ పార్టీలు నిరుద్యోగులను నిలువునా మోసం చేస్తున్నాయని విమర్శించారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేస్తే మార్పు తప్పకుండా వస్తుందన్నారు. గత పదహారేళ్లుగా పాత్రికేయ వృత్తిలో ప్రజా సమస్యలపై గలమెత్తుతూ పనిచేశానని, ఈ నెల 27న నిర్వహించే ఉప ఎన్నికల్లో తమకు కేటాయించిన 20వ నెంబర్‌పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. తనను గెలిపిస్తే స్థానిక పరిశ్రమల్లో 80 శాతం స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, ప్రభుత్వ టీచర్లకు ప్రమోషన్, ట్రాన్స్‌పర్ ప్రక్రియను వేగవంతంగా చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఐతగోని నర్సింహా, నిమ్మల స్వామి, బోరెం నవీన్‌రెడ్డి, ఐతగోని విష్ణు, ప్రవీణ్, శ్రీనివాస్, రాకేష్, జయంత్, ఉమేష్, సాయి శివ, డా॥విద్యారాణి తదితరులున్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

*చౌటుప్పల్, మే 22 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారం 7వ వార్డుకు చెందిన షేక్ అమీర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలన్న లక్ష్యంతో రాజీవ్ ట్రస్టు చైర్మన్ డా॥రావుల మాదవరెడ్డి సహకారంతో ట్రస్టు సమకూర్చిన రూ.10 వేల ఆర్థిక సహాయంను ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.ఖయ్యూం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డిలు బుధవారం మృతుని కుటుంబాన్ని పరమార్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి నల్ల నరసి ంహా, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, పాశం సంజయ్‌బాబు, పాశం శ్రీనివాస్, గుండెబోయిన ఐలయ్య, ఊదరి వెంకటేష్ మహాజన్, బద్రి బాలరాజు, జాజుల గణేష్, పెద్దిరెడ్డి వెంకటేశం, షేక్ కరీం తదితరులున్నారు.

## ఈ నెల 25న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*చౌటుప్పల్, మే 22 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 25న ఉదయం 10.30 గంటలకు ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ సందీప్ కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు, పంచాయతీ ప్రత్యేక అధికారులు సకాలానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## ప్రేమేందర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పాటుపడాలి : ఏనుగు సుదర్శన్‌రెడ్డి

*బీబీనగర్, మే 22 ప్రభాతవార్త*



నల్లగొండ,వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిజెపి బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలని కోరుతూ ఘట్‌కేసార్ ఎంపిపి, మేడ్చల్ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నెమురగొమ్ముల, రాయరావుపేట, జమీలాపేట, కొండమడుగు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కడెం పాండురంగం, ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ కమిటీ మోటె మహేష్, వెంకటకుమార్, బిజెవైఎం ఉపాధ్యక్షులు ప్రదీప్‌గౌడ్, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

*చిట్యాల రూరల్, మే22, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన బుట్టి సత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహగౌడ్ తమ పార్టీ నాయకులతో కలిసి సత్తమ్మ నివాసానికి వెళ్ళి ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబానికి రూ. 5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. నివాళులర్పించిన వారిలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, కార్యదర్శి చిరగోని శ్రీశైలం, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లయ్య, మాజీ వార్డు సభ్యులు అంతటి శోభరాజు, నాయకులు గోలి గణేష్, కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేష్, అరూరి నర్సింహ, గోలి మహేష్, అంశల శ్రవణ్, కూరాకుల సురేష్, చెరుకు నరేష్, కురాకుల సుధీర్, చిరగోని బాలు, చెరుకు శ్రీకాంత్, వడ్డేపల్లి చింటూ, దొండ యాదయ్య, మంకాల శ్రీను, గోలి అరవింద్, అరూరి శివ, బైకాని స్వామి, తదితరులు ఉన్నారు.



## కాల్వ నిర్మాణానికి విరాళం అందజేత

*చిట్యాల రూరల్, మే22, ప్రభాతవార్త:*



చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామ శివారులోని పిలాయిపల్లి కాల్వ నుండి గుండ్రాంపల్లి గ్రామ పరిధిలోని చెరువులను నీటితో నింపేందుకుగాను చేపట్టే కాల్వ నిర్మాణ పనులకు దొడ్ల డైరీ పరిశ్రమ మేనేజర్ రజనీ కుమార్ సమకూర్చిన రూ. 20వేలు నగదు విరాళాన్ని బుధవారం ఆపరిశ్రమ ప్రతినిధి సత్యనారాయణ చేతుల మీదుగా గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భీమిడి చిన్న వెంకట్‌రెడ్డి, నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, దోర్నాల రామచంద్రం, రాచకొండ కిష్టయ్య, బండ అంజయ్య, బత్తుల నర్సింహ, దుబ్బ కుమారస్వామి, బత్తుల సత్తయ్య, బండ లింగస్వామి, బొడిగె సైదులు, కోయగూర నర్సింహ, చెరుకు స్వామి, చెరుకు రామలింగం, మారగోని అంజయ్య, గోపగోని నర్సింహ, బుస్సు బిక్షపతి, భీమిడి చంద్రారెడ్డి, రెడపాక యాదయ్య, జెట్ట మల్లేశం, పరిశ్రమ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బాల నరసింహుని ఊరేగింపు

*చిట్యాల, మే22, ప్రభాతవార్త:*



చిట్యాల మున్సిపాలిటీలోని శివారులో గల శ్రీ బాల నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. స్వామివారి ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, బాలన్నశివస్వామి దేవాలయ చైర్మన్ బొబ్బరెడ్డి, కనకదుర్గ దేవాలయం చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ స్వామి, సాగర్ల గోవర్ధన్, భక్తులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి బూర నర్సయ్య గౌడ్ పరామర్శ

*చిట్యాల రూరల్, మే22, ప్రభాతవార్త:*



ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి కిందపడి తీవ్రగాయాలై హైదరాబాద్‌లోని పవన్‌సాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు బూరుగు సత్యనారాయణ గౌడ్‌ను భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి, మాజీ ఎంపి డా. బూర నర్సయ్యగౌడ్ బుధవారం ఆసుపత్రికి వెళ్ళి ఆయనన పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆసుపత్రి ఎండి డా. అలేటి శ్రీనివాస్‌గౌడ్‌తో మాట్లాడి బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్య ఖర్చుల నిమిత్తం బాధితుడికి ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో బిజెపి యువ మోర్చా నాయకులు ఉయ్యాల ప్రశాంత్ గౌడ్, అంతటి నరేష్‌గౌడ్, భూపతి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 1104 యూనియన్ ఆద్వర్యంలో మేడే ఉత్సవాలు

*రామన్నపేట, మే22 ప్రభాతవార్త*



తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆద్వర్యంలో బుదవారం మేడే ఉత్సవాలను మండల కేంద్రంలోని సబ్‌డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. యూనియన్ జిల్లా అద్యక్షులు అమర్నాద్ జెండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. ఉద్యోగుల, కార్మికుల సమస్యల పరిష్కారానికి 1104 యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డివిజన్ అద్యక్షులు అల్లె రమేష్, సెక్రటరీ సోమేశ్వర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సురెందర్‌రెడ్డి, అడిషనల్ సెక్రటరీ అశోక్, జాయింట్ సెక్రటరీ యాదయ్య, తిరుమలయ్య, శ్రీదర్, రమేష్‌రెడ్డి, షకీల్ బేగ్, మల్లయ్య, వేణు, రాములు, జాకీర్‌ఉస్సేన్, మదార్, క్రిష్ణ, శ్రీను,ప్రభాకర్,సురేష్, నరసింహ, మహేష్, సైదులు, గోపాల్ పాల్గొన్నారు.

# ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి

**నడిగూడెం,మే22,ప్రభాతవార్త ::**
మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్ళే రహదారులపై మూలమలుపులు, ప్రమాదకరంగా తయారయ్యాయి. అధికారులు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. గతంలో ఏర్పాటు చేసిన బోర్డులు తుప్పుపట్టి ఎందుకు పనికిరాకుండా పోయాయి. అధికారులకు ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పలు సార్లు విన్నవించినప్పటికి స్పందించడం లేదని పలువురు నాయకులు ఆరోపిస్తున్నారు. మండలంలోని చాకిరాల, రామాపురం, రత్నవరం, సిరిపురం, వల్లాపురం, కరివిరాల, బృందావనపురం, తదితర గ్రామాలకు వెళ్ళే రహదారులపై మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఢీ కొట్టుకునే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇరుకు రహదారులకు తోడు ఇరువైపులా కంప చెట్లు పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు మూల తిరుగుళ్ల వద్ద కనిపించడం లేదు. మండలంలోని 15 గ్రామాలకు వెళ్ళే రహదారులపై చాలా చోట్ల మూల తిరుగుళ్ళు ప్రమాదకరంగా మారాయి. గతంలో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న సంఘటనలు ఉన్నాయి. నిత్యం ఈ రహదారులపై వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అధికారులు రహదారులకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించడంతో పాటు మూలతిరుగుళ్ళ ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## కష్టపడి చదివితేనే విద్యార్థులు అనుకున్నా లక్ష్యాన్ని సాధించగలరు

**కోదాడ ప్రభాతవార్త:**
బాగా కష్టపడి చదివితేనే విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సునాయాసంగా సాధించగలిగి చదువు చెప్పిన గురువులకు, పెంచిన తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు పేరు ప్రఖ్యాతలు తీసుకురాగలరని నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం, బుధవారం కోదాడ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు ఈ దశలోనే ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని బాగా కష్టపడి చదివితేనే ఈ పోటీ ప్రపంచంలో ఉన్నత స్థానానికి చేరగలుగుతారని అన్నారు. అస్క్ ఆధ్వర్యంలో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి గత 12 సంవత్సరాలుగా బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు కోచింగ్ సెంటర్ ద్వారా విద్యను అందించడం చాలా అభినందించదగ్గ విషయమని తెలిపారు.



ఆస్క్ అధ్యక్షులు బల్గూరి స్నేహదుర్గయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆస్క్ వ్యవస్థాపకులు బల్గూరి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు, కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి, బొడ్డు హుస్సేన్, పిడమర్తి వెంకటేశ్వర్లు, నందిపాటి సైదులు, అమరబోయిన వెంకటరత్నం, కోర్స్ కో ఆర్డినేటర్ గంధం బుచ్చారావు, చెరుకుపల్లి కిరణ్, కే.కన్నయ్య, షరీఫ్, నటరాజ్, త్రివేణి, కే.శ్రీకాంత్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు పక్షాన పోరాటం చేసా

**కోదాడ ప్రభాతవార్త:**



స్థానిక బైపాస్ గ్రౌండ్‌లో మార్నింగ్ వాకర్స్‌తో కలిసి వాకింగ్ చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో తనను గెలిపించి శాసనమండలి సభకు పంపించినట్లయితే పట్టభద్రులు తరపున ప్రశ్నించే గొంతుక అవుతానని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని బైపాస్ గ్రౌండ్, బాయ్స్ హై స్కూల్‌లో మార్నింగ్ వాకర్స్‌తో ప్లేయర్స్‌తో కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసినట్లయితే పట్టభద్రులు నిరుద్యోగుల తరపున పోరాడుతానని గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్దులను నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ అభ్యర్థి పరిస్థితి అందరికీ తెలిసినదే, రెండో వ్యక్తి బీఆర్ఎస్ అభ్యర్థి తను ఎవరికి పరిచయం లేని వ్యక్తి అలాంటి వారికి ఓటేస్తే మీ పక్షాన వారు పోరాడరని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎం.అంజియాదవ్, బోలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, వంగవీటి శ్రీనివాసరావు, ఓరుగంటి కిట్టు, కవిత తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు చిక్కిన కిలాడి లేడి

**కోదాడ ప్రభాతవార్త:**
కోదాడ బస్ స్టాండ్‌లో గత నెల 18న మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మహిళ నుండి రూ.2లక్షల విలువైన బంగారు ఆభరణాలు, నగదు దొంగతనం చేసిన కేసులో నిందితురాలిని కోదాడ పోలీసులు పట్టుకున్నారు. పట్టణంలోని గోల్డ్ షాప్ బజార్‌లో సదరు మహిళ అనుమానాస్పదంగా తిరుగుతుండగా పట్టణ ఎస్ఐ.రంజిత్ రెడ్డి, సిబ్బంది అదుపులోకి తీసుకుని విచారించారు. తన పేరు కర్రెద్దుల లలిత, భర్త రవి అని, నెల్లూరు జిల్లా కావాలి మండలం బుడంగుంట అని తెలిపింది. బస్ స్టేషన్ నందు దొంగలించిన బంగారు ఆభరణాలు ఒక చంద్రహారం, రెండు జతల చెవి దిద్దులు, ఒక ముక్కు పుడక, ఒక బంగారు ఉంగరం(సుమారు 6 తులాలు) రూ.30వేల నగదును ఆమె వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలైన ఇట్టి మహిళపై రెండు తెలుగు రాష్ట్రాలలో సుమారు 50కిపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అదేవిధంగా ఆమె పలుమార్లు జైలు శిక్ష అనుభవించిదని ఎస్ఐ తెలిపారు. నిందితురాలి అరెస్టులో కీలకంగా వ్యవహరించిన కోదాడ పట్టణ ఎస్సై రంజిత్ రెడ్డి, సిబ్బంది సతీష్ యెల్లారెడ్డి తదితరులను కోదాడ టౌన్ సిఐ రాము అభినందించారు.

## ఆటో డ్రైవర్ల మధ్య ఘర్షణ

**-16 మందిపై కేసు నమోదు**

**కోదాడ ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఎర్రవరం జాల ఉగ్ర నరసింహ స్వామి దేవస్థానం వద్ద మంగళవారం రాత్రి ఆటో డ్రైవర్ల మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించి 16 మందిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎర్రవరం దేవాలయంవద్ద ఉండే ఆటో డ్రైవర్లకు హుజూర్నగర్ ఆటో డ్రైవర్లకు ఘర్షణ జరిగినట్లు ఆయన తెలిపారు. మంగళవారం రాత్రి హుజూర్నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్లు భక్తులను ఎక్కించుకొని గుడి వద్దకు వచ్చి దర్శన అనంతరం తిరిగి వెళుతున్న క్రమంలో స్థానిక ఆటో డ్రైవర్లు ఎర్రవరం భక్తులను మీరు తీసుకురావడానికి తీసుకు వెళ్ళడానికి వీలు లేదంటూ అడ్డుకోవడంతో ఘర్షణ ప్రారంభమైనట్లు తెలిపారు. ఘర్షణ తీవ్రతరమై హుజూర్నగర్ ఎర్రవరం ఆటోల డ్రైవర్లు ఒకరిపై ఒకరు పరస్పరం దాడులు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడులలో పలువురికి గాయాలైనట్లు తెలిపారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు 16 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## స్వామివారి ఊరేగింపు కార్యక్రమం

**మునగాల ప్రభాతవార్త:**
మండలపరిధిలోని మాధవరంలో వెంకటేశ్వర ఆస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామంలో బుధవారం ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరుని గ్రామాల్లోని పురవీధుల గుండా పల్లకిలో కోలాటాలు డబ్బు వాయిద్యాల మధ్య గడపగడప పూజా కార్యక్రమం చేపట్టారు. గ్రామస్తులు రెండు రోజుల నుంచి పండుగ వాతావరణం ఇంటికి వచ్చిన ఆడపడుచులతో ఇండ్లు కలకల్లాడిపోయాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎలుక బిందు, నరేందర్ రెడ్డి, వికారాబాద్, ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి కవిత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేనేపల్లి చందర్ రావు, లక్ష్మీనారాయణ రెడ్డి, రామారావు, నల్లపాటి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, నరేందర్, ఎలుక, కవిత, శేఖర్ రెడ్డి, సైదిరెడ్డి, నాగరాజు, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.






## పోస్టల్ ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**నడిగూడెం,మే22,ప్రభాతవార్త ::**



పోస్టల్ ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సూపరింటెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన పల్లా రవీందర్‌రెడ్డి ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందగా .. ప్రమాద భీమా కింద రూ.10లక్షలు మంజూరు కాగా ... చెక్కును బుధవారం మృతుని భార్య సునీతకు అందజేశారు. 396లు చెల్లించి పోస్టాఫీసులో టాటాఏఐజీ ప్రమాద భీమా చేయించుకోవడంతో రూ.10లక్షలు ప్రమాద భీమా కింద మంజూరయ్యాయి. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. భీమా సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోస్టాఫీసులో 300ల రకాల సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. పోస్టల్ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ మేనేజర్ రాజేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రయ్య, పోస్టుమాస్టర్ కాజామియా, నాయకులు వెంకన్న, ఈదయ్య, రామకోటి, పోస్టల్ ఉద్యోగులు రమేష్, రామనర్సయ్య, ఉప్పలయ్య, కావ్య, వీరబాబు, నజీర్, దుర్గప్రసాద్, శ్యాం, వెంకటేశ్వర్లు, శరత్, హారిక, వెంకన్న, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

**నడిగూడెం,మే22,ప్రభాతవార్త ::**
నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్‌కోరారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న మల్లన్న చట్టసభలకు ఎంపికైతే నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. ప్రశ్నించే గొంతుకను గెలిపించేందుకు పట్టభద్రులు కంకణం కట్టుకోవాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మల్లన్నపై ఎన్నో కేసులు బనాయించినప్పటికి మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగి ప్రజా సమస్యలే పరిష్కారమే పరమావధిగా పనిచేశారని అన్నారు. ఆయన గెలుపుకు పట్టభద్రులు సహకరించాలన్నారు.

## నిరాధారమైన ఆరోపణలు సరికాదు

**నడిగూడెం,మే22,ప్రభాతవార్త ::**
రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు నిరాధారమైనవని నడిగూడెం మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్ అన్నారు. నోటికి వచ్చినట్లు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాజకీయ అనుభవం లేకుండా చిల్లర మాటలు మాట్లాడితే ప్రజలు క్షమించరని అన్నారు. మహేశ్వర్‌రెడ్డి చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకో వాలన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీతి, నిజాయతీకి మారుపేరన్నారు. తప్పుడు మాటలను వెనక్కి తీసుకోకపోతే కోదాడ, హుజూర్‌నగర్ ప్రజలేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలు కూడా మహేశ్వర్‌రెడ్డికి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుని మృతి



**కోదాడ ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్ వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వృద్ధుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణా జిల్లా వత్సవాయి గ్రామానికి చెందిన షేక్ సైదా(60) రామాపురం క్రాస్ రోడ్ వద్ద రోడ్డు దాటుతుండగా విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్లే లారీ ఢీ కొట్టడంతో సైదా అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

# జిల్లాలను కలుపుతూ సిద్దిపేట డిపో మరో నూతన బస్ సర్వీస్ ప్రారంభం

రాజాపేట ప్రభాతవార్త:

సిద్దిపేట, జనగామ, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ నాలుగు జిల్లాలను కలుపుతూ సిద్దిపేట డిపో ఆధ్వర్యంలో మరొక నూతన బస్ సర్వీస్‌కు బుధవారం శ్రీకారం చుట్టారు. సిద్దిపేట డిపో అధికారులు గతంలో సద్దిపేట వయా కొమురవెల్లి రాం సాగర్, రాజాపేట, యాదగిరిగుట్ట, బస్ సర్వీస్‌ను ఆదరించినందుకు బస్ సక్సెస్ ఫుల్‌గా నడుస్తున్నందుకు వివిధ గ్రామాల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం సిద్దిపేట మధ్యాహ్నం 2:30 గంటలకు బయలుదేరే మరొక నూతన బస్ సర్వీస్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. మధ్యాహ్నం 2:30 నిమిషాలకు సిద్దిపేట డిపో నుంచి బయలుదేరి వయా కొమురవెల్లి, రాంసాగర్, కడవేర్గు, పెద్ద రాజాపేట్, నాగపూరి, శభాష్ గూడెం, సాల్వపూరం, సింగారం, జాల, పాముకుంట, రాజాపేటకు సాయంత్రం 3:30/4:00 వరకు చేరుకుంటుందని, రాజాపేట నుంచి బయలుదేరి నరసాపురం, గంధమాల, జగదేవ్ పూర్, ఇటిక్యాల ఎర్రవల్లి దావరకుంట కర్కపట్ల లక్ష్మాపూర్ మూడు చింతలపల్లి, ముద్దమర్రి కీసర, కుషాయిగూడ, సికింద్రాబాద్ స్టేషన్‌కు 6:00 గంటల వరకు చేరుకుంటుందన్నారు. తిరిగి యధావిధి రూట్లలో జయదేవ్ పూర్ గంధమల రాజాపేటకు రాత్రి 7:30/8:00 చేరుకుంటుందని వివరించారు. రాజాపేట నుండి బయలుదేరి పాముకుంట, జాల, సింగారం, సాల్వపూర్, శభాష్ గూడెం, నాగపురి పెద్దరాజు పేట, కడవేర్గు, రాంసాగర్, కొమురవెల్లికి రాత్రి 9:00 నైట్ హాల్ చేయబడుతుందని, ఉదయం ఐదు గంటలకు బయలుదేరి



వయా రాంసాగర్, నాగపురి, రాజాపేట, నర్సాపురం, గంధమాల, జగదేవ్‌పూర్, ఇటిక్యాల ఎర్రవల్లి దావరకుంట, కర్కపట్ల, లక్ష్మాపూర్, ముడిచింతలపల్లి, కీసర, కుషాయిగూడ, ఈసీఐఎల్ హౌసింగ్ బోర్డు కాలనీ లాలాపేట్ తార్నాక మెట్టుగూడ సికింద్రాబాద్ స్టేషన్ ఉదయం 8 గంటలకు చేరుకుంటుందని వివరించారు. సికింద్రాబాద్ స్టేషన్ నుంచి 8 గంటలకు బయలుదేరి జగదేవపూర్, రాజాపేట, నాగపురి, రాంసాగర్, కొమరవెల్లి మీదుగా సిద్దిపేటకు ఉదయం 11:30 గంటలకు డిపోకు చేరుకుంటుందని చెప్పారు. ఆయా గ్రామాల ప్రజలు ప్రయాణికులు ఇట్టి బస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం భర్త ఇంటిముందు భార్య వంట వార్పుతో నిరసన

-బెదిరింపులకు గురి చేస్తూ తన భర్త చంపే ప్రయత్నం చేస్తున్నాడంటూ ఆరోపణ





**రాజాపేట ప్రభాతవార్త:** న్యాయం కోసం భర్త ఇంటి వద్ద వరకు నిరసన వ్యక్తం చేస్తున్న తనకు బెదిరింపులు అత్యాయత్నం పరిస్థితులు కనబడుతున్నాయని తనకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆప బోనని ఓ అబల తన ఆవేదనను వెలుబుచ్చింది. బుధవారం జరిగిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామంలో బుధవారం రేకులపల్లి పద్మారెడ్డి రెండవ కుమారుడు రేకులపల్లి మహిపాల్ రెడ్డి అనే యువకుడు చిన్నం భాను అనే బీసీ కులానికి చెందిన మహిళను మూడు సంవత్సరాల క్రితం ప్రేమించి సింహాచలం ఆలయంలో పెళ్లి చేసుకున్నాడు. తన దగ్గర ఉన్న డబ్బులు రూ.70 లక్షలు భర్త మహిపాల్ రెడ్డికి ఇచ్చినట్లు భాను తెలిపింది. 22 తులాల బంగారు గొలుసు కూడా ఇచ్చినట్లు తెలిపింది. మోత్కూర్‌లో ప్లాటు తన భర్త మహిపాల్ రెడ్డి అమ్ముకున్నాడని, సంసారానికి పనికిరానని అంటున్నాడన్నారు. సంసారం చేస్తామని చెప్పినా పెద్ద మనుషుల సమక్షంలో 2022వ సంవత్సరంలో ఒప్పంద కాగితము తన భర్త రాసి ఇచ్చినాడన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు రావడం లేదని, ఇంటికి రావడం లేదని ఎక్కడున్నాడో సమాచారం తెలవదని, తన ఫోన్ పనిచేయడం లేదని భాను తెలిపింది. మేటినిల్లు గ్రామమైన రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామానికి ఏప్రిల్ నెలలో వచ్చానని, తన అత్త ఇంట్లోనే ఉండి వారితో కలిసిమెలసి ఉంటున్న సమయంలో తనపై రౌడీలతో అత్యాయత్నానికి పాల్పడుతున్నట్లు ఆరోపించింది. బూరుగుపల్లి గ్రామస్తుల సహకారంతో ప్రాణాపాయం నుండి తప్పించుకొని మరుసటి రోజు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపింది. తనకు ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగ లేదని ఆమె ఆరోపించింది. తనకు న్యాయం జరిగేంత వరకు నిరసన దీక్ష చేస్తానని ఆమె హెచ్చరించింది. ప్రాణాలు పోయినప్పటికీ తన న్యాయ పోరాటం ఆపబోనని, తన భర్త మహిపాల్ రెడ్డితో కలిసి సంసారం చేసేలా పోలీసులు, అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరింది. అబల పోరాటానికి పలువురు మద్దతు తెలిపారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

తుర్కపల్లి ప్రభాతవార్త:

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నట్లు తుర్కపల్లి మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. బుధవారం ఆయన మాదాపురం, మల్కాపూర్, కెసియ తండా, తుర్కపల్లి గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మ ఆదరర్శ పాఠశాలల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని వసతులు సౌకర్యాలు కల్పించుటకు అందులో భాగంగా పాఠశాలల్లో మంచినీటి వసతులు, మైనర్ రిపేర్, బాల బాలికలకు మూత్రశాలలు రిపేర్ చేయడం, విద్యుత్ సౌకర్యం కల్పించుచున్నట్లు తెలిపారు. ఇట్టి పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా ఈ పనులను నాణ్యతతో నెల చివరిలోగా పూర్తి చేయాలని అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులను ఆదేశించారు. ఇట్టి పనులను ప్రతిరోజు గ్రామంలోని పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించి పనుల ప్రగతి నివేదికను ప్రతిరోజు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఏఈ అమరేందర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## కురుమలు సంఘటిత శక్తిగా ఎదగాలి

-కురుమ సంఘం మండల అధ్యక్షుడు వస్పరి సుధాకర్

రాజాపేట ప్రభాతవార్త:



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమలు పార్టీలకు అతీతంగా సంఘటితశక్తిగా ఎదగాలని కురుమ సంఘం మండల అధ్యక్షుడు వస్పరి సుధాకర్ పిలుపునిచ్చారు. బుధవారం రాజాపేట మండల కేంద్రంలో జరిగిన కురుమ సంఘం మండల విస్తృతస్థాయి సమావేశంలో బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కురుములు రాజ్యాధికార సాధనకు దొడ్డి కొమరయ్య వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ముందుకు సాగాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలని అన్ని రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేశారు. గొర్రెల కాపరులకు కేటాయించిన భూముల కబ్జాకు గురవుతున్న నేపథనంయలో వాటిని పరిరక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీ కుల గణన చేపట్టి బీసి రిజర్వేషన్ల పెంచుటకు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నేతలు మీస బాల మల్లయ్య, పోసుగొండ రాములు, గవ్వల సిద్దేశ్వర్, రేగు సిద్ధులు, బాల్ద శ్రీకాంత్, కాకళ్ళ ఉపేందర్, దయ్యాల శ్రీనివాస్, ఎమ్మ శ్రీను, యాదగిరి, పర్వతాలు, వెంకటేష్ తదితర నేతలు పాల్గొన్నారు.

## వైభవంగా మహా సుదర్శన హోమం


తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో గల వెంకటగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈనెల 20వ తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం మహా సుదర్శన హోమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం మహాభిషేకం నిర్వహించారు. 23వ తేదీన శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పురోహితుడు రమాకాంత్ శర్మ, మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, కర్రే రాజ్ కుమార్, డాక్టర్ రవి, వాసుదేవ రెడ్డి, కల్లూరి వెంకట నరసింహారెడ్డి, కల్లూరి చిన్న నరసింహారెడ్డి, గణేష్ రెడ్డి, కర్రే ఉపేందర్ గౌడ్, కర్రె కరుణాకర్, గుడిపాటి సమరసింహారెడ్డి, సుశ్రుత గ్రామీణ వైద్యులు సంఘం జిల్లా అధ్యక్షులు అంబటి చెన్న కిష్టయ్య, గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట గ్రామంలో మరణించిన గొల్లపల్లి సత్తయ్య, వనం వెంకట నర్సుల కుటుంబాలకు స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ బుధవారం క్వింటాల్ బియ్యాన్ని 50 కిలోల చొప్పున రెండు కుటుంబాలకు అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మహేందర్ గౌడ్, రమేష్ గౌడ్, సురేష్, శ్రీను, ఉపేందర్ గౌడ్, చింటూ, హరిబాబు, రవీంద్ర చారి, నాగరాజు, సాయి ప్రవీణ్, గౌరయ్య, కిష్టయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కేదారి గౌడ్‌ను పలువురు అభినందించారు.

# తీన్మార్ మల్లన్నను ప్రశ్నించే గొంతుకని చెప్పుకోవడం సిగ్గుచేటు

...కొప్పు భాష

**చింతపల్లి,22మే,ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అధికార పార్టీ పక్షాన పోటీ చేస్తూ ప్రశ్నించే గొంతుకను అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని బిజెపి రాష్ట్ర నాయకులు, దేవరకొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ కొప్పు భాష అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు శివర్ల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చింతపల్లి మండల ఎమ్మెల్సీ కోఆర్డినేటర్ల సమావేశానికి భాష ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అధికార పార్టీ పక్షాన పోటీ చేస్తూ ప్రశ్నించే గొంతుకను అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. తీన్మార్ మల్లన్న ఒక చీటర్, బ్లాక్‌మెయిలర్ అని ,బిఆర్ఎస్ పార్టీ అనేది ఒడిసిపోయిన అధ్యయనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ,మండల కోఆర్డినేటర్‌లు చెనమోని రాములు,గోపిడి అనిల్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎగిరిశెట్టి అనిత,మండల



ప్రధాన కార్యదర్శి మండల కోఆర్డినేటర్‌లు బొడ్డు మహేష్ గౌడ్, కుకుడపు రామకృష్ణ,ధరణీపతి రమణారావు, గుర్రం వెంకటరమణ, గొడుగు శ్రీనివాస్, ఏర్పుల యాదగిరి, సముద్రాల నగేష్, సీనియర్ నాయకులు కనిగరి గోవర్ధన్, వెన్నం శేఖర్, సందుపట్ల రాజేష్, సాగర్, గజ్జె అభినవ్, కుందేళ్ల చెన్నయ్య, గడ్డి మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అగ్రగామి సంస్థ ఎల్ఐసి



ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ సుధాకర్

**నల్లగొండ, మే 22, ప్రభాతవార్త**

భారతదేశంలోనే అగ్రగామి సంస్థగా భారతీయ జీవిత బీమా సంస్థ వెలుగొందుతుందని నలగొండ పట్టణానికి చెందిన ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వి.సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో నల్లగొండ ఎల్ఐసి బ్రాంచ్2 మేనేజర్ కొందూరు వెంకన్న ఆధ్వర్యంలో ఎల్ఐసి సంస్థ ప్రముఖ వ్యక్తుల సంప్రదింపు కార్యక్రమంలో భాగంగా నల్గొండలోని ప్రముఖ శిశువైద్యుడు డాక్టర్ వి.సుధాకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీదారులకు ఎన్నో మెరుగైన సేవలు అందించటంతో పాటు పలు సాంఘిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎల్ఐసి లో పాలసీదారులకు సేవలందించేందుకు యువత మహిళలు ముందుకు వచ్చి ఏజెంట్లుగా రాణించి ఆర్థిక స్వావలంబనను సాధించాలన్నారు. ఈసందర్భంగా బ్రాంచ్ మేనేజర్ వెంకన్న మాట్లాడుతూ ఎల్ఐసిలో ఇఖఅఖ కార్యక్రమం ద్వారా ప్రముఖ వ్యక్తులను కలిసి సన్మానించడంతోపాటు ఎల్ఐసి చేపట్టిన పలు పథకాలను వివరించడం జరుగుతుందన్నారు. డాక్టర్ సుధాకర్ చిన్నపిల్లల డాక్టర్‌గా ఎంతో ప్రఖ్యాతి గావించారని కొనియాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువత, మహిళ విద్యార్థులు డాక్టర్ సుధాకర్‌ను ఆదర్శంగా తీసుకొని ఎల్ఐసి ఏజెంట్లుగా పనిచేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ కిషన్‌నాయక్,అధికారులు జంగయ్య, మైథిలి రామర్స్, విశ్రాంత విస్తరణ అధికారి రేపాల మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**కట్టంగూర్, మే 22,ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలకు పాఠశాలలు ప్రారంభించేనాటికి పాఠ్యపుస్తకాలను అందజేయడమే లక్ష్యమని మండల విద్యాధికారి మేక నాగయ్య పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలో మండలంలోని పలు పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తోందని, అందులో విద్యనభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు విద్యతోపాటు మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత దుస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో నోడల్ అధికారి,హైస్కూల్ హెచ్‌ఎం



అంబటి అంజయ్య, బొల్లేపల్లి పిఎస్ హెచ్‌ఎం ఆలకుంట్ల వెంకటేశ్వర్లు, సిఆర్‌పిలు అంబర్ల సత్యనారాయణ,పోలగోని రవికుమార్, పోలగోని లింగయ్య,రమేష్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ కొప్పు గోవర్ధన్‌గౌడ్, సిబ్బంది రామలింగయ్య, వేముల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**డిండి, మే 22,ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలకు పాఠశాలలు ప్రారంభించేనాటికి పాఠ్యపుస్తకాలను అందజేయడమే లక్ష్యమని మండల విద్యాధికారి ఇస్లావత్ సామ్యానాయక్ పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలో మండలంలోని పలు పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తోందని, అందులో విద్యనభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు విద్యతోపాటు మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత దుస్తులను అందజేయడం జరుగుతుందన్నారు.



# కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**డిండి, మే 22,ప్రభాతవార్త**



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం మండల తహశీల్దార్ తిరుతయ్య లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా మండలానికి చెందిన దాదాపు 65మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యాంనాయక్, సీనియర్ అసిస్టెంట్ ముస్తాఫా, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.




# గ్రామస్తులకోసం బెంచిల ఏర్పాటు

...పెండ్యాల వెంకటేశ్వర్‌రావు

**చండూరురూరల్,22మే,ప్రభాతవార్త:**



మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో పెద్దవారు చిన్నపిల్లలు సేద తీరడానికి రెండు సిమెంట్ బెంచీలను గ్రామానికి చెందిన పెండ్యాల వెంకటేశ్వర్‌రావు తన సొంత డబ్బులను వెచ్చించి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసు పైబడినవారు,ఇతరుల కూర్చోవడానికి వీలుగా ఈ బెంచీలను ఏర్పాటు చేసినట్లు, గ్రామానికి ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జిల్లా నాయకుడు గురుపాటి గణేష్,కురుపాటి శ్రీను, కురుపాటి నరేష్, దామెర యాదయ్య, గ్రామ పెద్దలు రామలింగం,కిష్టయ్య, ముత్తమ్మ, పరశురాం,తిదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ సమావేశాన్ని విజయవంతం చేయండి

**చింతపల్లి,22మే,ప్రభాతవార్త:**



దేవరకొండలో టిటిడి కళ్యాణ మండపం లో గురువారం నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు భారతీయ జనతాపార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజి మంత్రి ఈటల రాజేందర్,మాజి జాతీయ బిసి కమీషన్ సభ్యుడు ఆచారి, బిజెపి రాష్ట్రఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి హాజరవు తున్నట్లు తెలిపారు.పట్టభద్రులు, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అందుబాటులోకి జీలుగ విత్తనాలు

..మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్

**మునుగోడు,22మే,ప్రభాతవార్త:**



మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకారం నందు జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు వినియోగించుకోవాలని మునుగోడు మండల వ్యవసాయ అధికారి సూదగాని శ్రీనివాస్ గౌడ్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.జీలుగు విత్తనాలు 30 కెజిల బస్తాకు పూర్తి ధర రూ. 2790 సబ్సీడి 1674 పోను రైతు సోదరులు 1116 చెల్లించి తీసుకోవాలని, ఇందుకోసం భూమి పాస్ బుక్, ఆధార్ జీరాక్స్‌లు వెంట తీసుకుని రావాలని తెలిపారు.

# పేద మహిళలకు చీరల పంపిణి

**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిదిలోని రాగంపేట హనుమాన్ దేవాలయంలో ఆలయ చైర్మెన్ నలుమాచు మనోహర్ రాధ వివాహ వార్షికోత్సవం సందర్బంగా పేద మహిళలకు 101 చీరలను పంపిణి చేశారు. ఈ సందర్బంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న నలుమాచు రాధ మనోహర్ దంపతులను పలువురు గ్రామస్తులతో సహా ఎంపిటిసి సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి సభ్యులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి, బొల్లం సరోజన, బైరి వెంకటసాయి, ఎలిగేటి మల్లేశం, దండే వెంకటేష్, నజ్మా, లక్ష్మి, లక్ష్మమ్మ, రాజమ్మ, లింగమ్మ, రాజేశ్వరి, వినోద, కృష్ణమ్మ, పుష్ప, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# కర్మభూమి నల్లగొండ నేలను ఎప్పటికీ మరువలేను

### విశ్వవిద్యాలయం అభివృద్ధికి అందరూ కృషి చేయాలి

### వీడ్కోలు సభలో ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి

నార్కట్‌పల్లి, మే 22 ప్రభాతవార్త

అత్యంత ఆదరాభిమానాలను పంచిన కర్మభూమి నల్లగొండ నేలను ఎప్పటికీ మరువలేనని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు. మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతిగా అభివృద్ధి పథంలో నడిపి దవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం కళాశాలల యాజమాన్యాలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో జరిగిన వీడ్కోల సమావేశంలో సిబ్బంది కళాశాలల యాజమాన్యాలు ఆచార్య గోపాల్ రెడ్డితో తమకున్న అనుబంధాన్ని వారి సేవలను కొనియాడారు. అనంతరం గోపాల్ రెడ్డి దంపతులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండతో తన అనుభవాన్ని పంచుకున్నారు. సిజి సెంటర్ అధ్యాపకునిగా ప్రారంభించిన తన ప్రస్థానం అత్యున్నత అకాడమిక్ పదవైన ఉపకులపతి సైతం నల్లగొండతోనేముడిపడటం యాధృఛ్చికం, అత్యంత అదష్టంగా భావిస్తున్నానన్నారు. మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం అభివృద్ధికి అన్ని సానుకూలతలు ఉన్నట్లు, సిబ్బంది కొరతను అధిగమించి కొత్త కోర్సులను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలోనే ఉన్నత విద్యలో అగ్రగామిగా నిలవచ్చునన్నారు. తన ప్రస్థానంలో జరిగిన నాక్ ర్యాంకు అక్రేడేషన్, నూతన భవనాల ప్రారంభం, స్నాతకోత్సవం, అధ్యాపకుల కేరీర్ అడ్వాన్స్‌మెంట్ తదితర నిర్ణయాలలో సిబ్బంది , పాలకమండలి సభ్యుల



చొరవ సహాయ సహకారాలు మరువలేనివన్నారు. రాబోవు రోజుల్లో ఉష మరియు రూస నిధులతో నూతన హాస్టల్స్ భవనాలు మరియు పరిపాలన భవనాలకు సైతం అనుమతులు పొందినట్లు తెలిపారు. వ్యవస్థ కల్పించిన అవకాశాన్ని వినియోగించుకుని ప్రతి ఒక్కరూ శ్రద్ధాశక్తులతో సంస్థ ఉన్నతికి తోడ్పడాలని సూచించారు. విద్యార్థులతో స్నేహపూర్వక అనుబంధం ఎన్నో గుణాత్మకమైన మార్పులకు బాట వేస్తుందన్నారు. ఈ సందర్భంగా మూడేళ్ళ తన పదవీ కాలంలో తనకు సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఎంవి గోనరెడ్డి, కృష్ణారెడ్డి, ఉపేందర్ రెడ్డి, దోమల రమేష్, ప్రేమ్ సాగర్, మద్దిలేటి, అరుణప్రియ. సుధారాణి, మిరియాల రమేష్. వై. ప్రశాంతి, ఆకుల రవి, సూర్యనారాయణ రెడ్డి, రేఖ, అన్నపూర్ణ , నేషనల్ ఎలక్షన్ వాచ్ ప్రెసిడెంట్ బోమ్మరబోయిన కేశవులు, తదితర అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.




## ఎడ్‌సెట్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

నార్కట్‌పల్లి, మే 22 ప్రభాతవార్త



రెండు సంవత్సరాల బిఈడి ప్రవేశానికి గాను నిర్వహించే అర్హత పరీక్ష తెలంగాణ ఎడ్ సెట్ 2024 నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కన్వీనర్ ఆచార్య తాళ్ళ మృణాళిని తెలిపారు. మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించి రెండవసారి ఎడ్‌సెట్ నిర్వహిస్తున్నట్లు చైర్మన్ ఆచార్య గోపాల్ రెడ్డి తెలిపారు. పలు దఫాలు వివిధ అధికారులతో సమావేశాలు నిర్వహించి సజావుగా సాగేందుకు తగు సూచనలు చేసినట్లు ఆయన తెలిపారు. గురువారం మొత్తం రెండు విడతలుగా జరుగనున్న ఈ పరీక్షకు 33879 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, మొదటి సెషన్‌లో 1629 మంది, రెండవ సెషన్లో 16950 మంది అభ్యర్థులకు పరీక్ష నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 79 పరీక్షా కేంద్రాల్లో , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు మరియు విజయవాడ నగరాల్లో సైతం పరీక్ష నిర్వహించనున్నారు. సమయ నిబంధన ఉన్న కారణంగా ఉదయం పరీక్షా కేంద్రాలకు ఉదయం 10 గంటల తర్వాత, మధ్యాహ్నం 2 గంటల తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించ బోరని, 90 నిమిషాలముందే చేరుకోవాలని తెలియజేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లుకు నిర్వాహకులకు సూచించినట్లు తెలిపారు. అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రాల వివరాలను , హాల్‌టిక్కెట్లను వెబ్‌సైట్ నుండి సవివరంగా తెలుసుకోవాలని సూచించారు.

# బాల్య స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక భరోసా



### మృతుడి కుటుంబానికి రూ. 1.65 లక్షలు ఆర్థిక సాయం

చిట్యాల రూరల్, మే22, ప్రభాతవార్త:

మానవతా విలువలు కనుమరుగవుతున్న నేటి తరంలో తమ చిన్ననాటి పాఠశాల తరగతి విద్యార్థి, తమతోపాటు కలిసి చదువుకున్న బాల్య స్నేహితుడు ఇటీవల మృతి చెందడంతో తోటి మిత్రులు స్పందించి శోకసంద్రంలో ఉన్న స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించి ఉదారతను చాటుకున్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన పానుగుళ్ళ వెంకటేశం గౌడ్ ఈనెల 12న అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు వెంకటేశంతో పాటు 1985 86 విద్యాసంవత్సరంలో గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన తోటి మిత్రులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. పూర్వ విద్యార్థులంతా కలిసి సేకరించిన రూ. 1.65లక్షలు నగదును మృతుడి కుమారుడు శివకుమార్‌కు అందజేసి ఆర్థిక భరోసా కల్పించారు. పూర్వ విద్యార్థులు వెంకటేశంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, అందరితో కలుపుగోలుగా ఉండేవాడని కన్నీటి పర్యంతమయ్యారు. స్నేహితుని కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొయగూర శ్రీనివాస్ (సన్నీ), కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, తాటి ధనుంజయ, గోలి శ్రీనివాసులు, వీరమల్ల శ్రీనివాస్, గోపగోని అంజయ్య, శివశెట్టి సుదర్శన్, ఉప్పల అంజయ్య, కొండ శేఖర్‌రెడ్డి, పైళ్ల మల్లేశం, గరిషె వెంకటేశం, చెరుకుపల్లి నరేందర్, కోయగూర లింగస్వామి, మారగోని జానయ్య, అండాలు, బెదరకోట యాదయ్య, కెఎల్‌వి. ప్రసాద్, బండమీది కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత


రామన్నపేట, మే22 ప్రభాతవార్త



మండలంలోని నీర్నెంల గ్రామానికి చెందిన చిప్పలపల్లి మధు ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకుని గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నోముల కుమార్ బుదవారం బాదిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. తనవంతుగా 5000రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధు పిల్లల చదువు కోసం భవిష్యత్తులో తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసానిచ్చారు. ఆయన వెంట నోముల చిరంజీవి, నోముల విష్ణు, నోముల ప్రవీణ్, నోముల నరసింహ, వంగాల గోపాల్ ఉన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, మే 22, ప్రభాతవార్త:




నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన ఏబీఎన్ రిపోర్టర్ దోసపాటి నాగరాజు పవిత్ర గౌడ్ గార్ల కుమారుని మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని చిన్నారుడిని ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో శ్యామల శ్రీనివాస్ బచ్చుపల్లి గంగాధర్ రావు కొండ శ్రీను గౌడ్ గాదగోని కొండయ్య లింగాల వెంకన్న గాజుల శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యూనిఫామ్స్ సరైన సమయంలో అందజేయాలి

చిట్యాల, మే22, ప్రభాతవార్త:



ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అందజేసే యూనిఫాం నిర్ధేశిత సమయంలో అందజేయాలని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ పూర్ణచందర్ అన్నారు. చిట్యాల మున్సిపాలిటీలోని ముత్యాలమ్మగూడెం కాలనీలో ఏర్పాటు చేసిన యూనిఫామ్ స్టిచ్చింగ్ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలో మహిళా సమభావన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలో మహిళా సమభావన సంఘాలకు అప్పగించారు. ఆయా సమభావన సంఘాల వారు గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో సెంటర్‌ను ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు యూనిఫామ్‌ను కుడుతున్నారు. ఈనెల 29లోగా యూనిఫామ్స్ అందజేయాలని పిడి డిఆర్‌డిఏ నాగిరెడ్డి, పిడి మెప్మా కరుణాకర్, టిఎంసి సరిత, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**వలిగొండ ప్రభాతవార్త:** పహిల్వానుపూర్ గ్రామంలో ఇటీవల అకాల మరణం పొందిన బొడ్డుపల్లి నర్సింహా ప్రభుత్వ ఉద్యోగంలో ప్రిన్సిపాల్‌గా కొంతకాలం పనిచేసి గుండెపోటుతో ఎలక్షన్ డ్యూటీలో కన్నుమూసిన అతని ఇద్దరి చిన్న పిల్లల భవిష్యత్ కోసం అతని తోటి పాత విద్యార్థి అయిన ఎలిమినేటి జంగారెడ్డి సహృదయంతో రూ.25వేలు విరాళంగా అందజేశారు. ఈ యొక్క డబ్బు పిల్లల భవిష్యత్ అవసరాలకు పనికిరావాలనే ఉద్దేశంతో ఇచ్చినట్లు సహచరుల ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో తన అవసరం ఉంటే తప్పక ఆదుకుంటానని ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, కుల పెద్దలు, బంధువులు పాల్గొన్నారు.

# పక్షివాలని చెట్టు,ప్రాణం మీదకు తెస్తుంది

**చండూరురూరల్,22మే,ప్రభాతవార్త:** పర్యావరణంలో అందరూ ప్రశాంత జీవితం గడపాలని, ప్రకృతిలో సేద తీరాలని కోరుకుంటారు. స్వచ్ఛమైన గాలి,పచ్చని చెట్లమధ్య ప్రశాంతంగా ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఆహారం,నీరు కలుషితంతోపాటు మనకు తెలియకుండానే నేడు చెట్లు (కోనో కార్బస్) చెట్లు కూడా ప్రమాదంలో పడేస్తున్నాయి.ఈ చెట్లు అందం ఆకర్షణ,చిక్కని పచ్చదనంతో ఉంటూ కోనో కార్బస్‌గా పిలవబడే ఈ చెట్లు ప్రతి ఇంట్లో,తోటలు, ప్రకృతి వనాల్లో ,రియల్ ఎస్టేట్ వెంచర్,పార్కుల్లో,ఫంక్షన్‌హాల్స్ తదితర ప్రదేశాలలో ప్రధానంగా రహదారుల వెంట విరివిగా పెంచుతున్నారు.ఈ చెట్లపై పక్షులు వాలవు,వాటి ఆకులను పశువులు తినవు,వాటి పుప్పొడితో శ్వాసకోశ వ్యాధులు వస్తాయని ,ఇది ఒక విష వృక్షంగా వృక్ష శాస్త్ర పరిశోధనలు వెల్లడించాయి.మొదట ఇవి అమెరికా, అరబ్,మధ్యప్రదేశ్ దేశాలు విస్తృతంగా పెంచేవారు.ఈ చెట్లు పెట్టిన వెంటనే నాటుకుని కొద్ది కాలంలోనే ఏపుగా పెరుగుతాయి.దీనిని గమనించినా ఆయా దేశాల శాస్త్రవేత్తల పరిశోధనల్లో ఈ భయంకర నిజాలు బయటపడ్డాయి. వీటి గురించి తెలియని మరికొన్ని దేశాలలో అప్పటికే విస్తారంగా ఈ చెట్లను పెంచారు. అయితే ఇవి విష వృక్షాలు అని పరిశోధకులు వెల్లడించడంతో ప్రపంచ దేశాలు ఈ మొక్కను నిషేదించాయి.కానీ హరితాహారంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఈ మొక్కలను నాటారు.ఆలస్యంగా గుర్తించి నిషేధించారు.కానీ నాటిన చెట్లను తొలగించలేదు.మొక్కే కదా అని చూడకుండా తీసేయడం తక్షణ పరిష్కారం అని వృక్ష శాస్త్ర నిపుణులు అంటున్నారు.ఈ మొక్క ప్రమాదం అని తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది.జిహెచ్ఎంసి ఈ మొక్కను నాటవద్దని ఆదేశించింది.విదేశి మొక్క అయిన కోనో కార్బస్ మన వాతావరణ సమతుల్యతను దెబ్బతీస్తుందని వృక్ష శాస్త్రవేత్తలు



చెబుతున్నారు.ఈ మొక్క ఏపుగా పెరిగి పచ్చదనంతో ఆకట్టుకుంటుంది.కానీ దీనిద్వారా పీల్చే గాలి నాణ్యతపై దెబ్బ తీసి తీవ్ర ప్రభావం చూపుతుంది.ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీలలో నాటేశారు.ఇవి చండూరు మండలంలోని ప్రకృతి వనాల్లో ఉన్నాయి.ప్రభుత్వం నిషేధించిన ఈ చెట్లు ఇప్పటికే ఏపుగా పెరిగి పెద్దవయ్యాయి.పక్షులు, పశువులకు ఉపయోగపడని ఈ చెట్లు జీవ వైవిధ్యానికి ముప్పుగా పరిణమిస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.వీలైనంత త్వరగా ఈ మొక్కలను తొలగించి వాటి స్థానాలలో దేశీయ మొక్కలు నాటాలని అంటున్నారు.

# రైస్ మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్ రైస్



(సిఎంఆర్) లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశించారు.

**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో రైస్ మిల్లర్లతో 2023-24 వానాకాలం, యాసంగి కష్టం మిల్లింగ్ రైస్ పై సమీక్షించారు. 2023- 24 వానకాలానికి సంబంధించిన సీఎంఆర్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కాగా జిల్లాలో వానకాలంలో మిల్లర్లకు ప్రభుత్వం 3,22,754 మెట్రిక్ టన్నుల ధాన్య ఇవ్వగా, 216816 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యాన్ని మిల్లర్లు ప్రభుత్వానికి సీఎంఆర్ రూపంలో ఇవ్వాల్సి ఉంది. ఇందుకుగాను మిల్లర్లు లక్ష 4 వేల 451 మె. టన్నుల బియ్యం ఇచ్చారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తక్కిన 1,16,365 మె.ట సీఎంఆర్‌ను సైతం వెంటనే చెల్లించాలని, ఇందుకుగాను సీఎంఆరన చెల్లించే విధానాన్ని వేగవంతం చేయాలని అన్నారు. కొందరు మిల్లర్లు 40 శాతం కన్నా తక్కువగా ఉన్నారని అలాంటివారు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి త్వరితగతన చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 15 రోజుల్లో పురోగతి కనిపించాలని అన్నారు. సీఎంఆర్ విషయంలో మిల్లర్లు సీరియస్‌గా ఉండాలని అన్నారు. 2023- 24 యాసంగికి సంబంధిం చి ఇప్పటివరకు మిల్లర్లు 29812 మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారని, తక్కినది సైతం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ మిల్లర్లను ఆదేశించారు. యాసంగి సిఎంఆర్‌ను వేగవంతం చేయాలని ఆమె చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఎఫ్ సి ఐ జిల్లా మేనేజర్ సుశీల్ కుమార్ సింగ్, ఎఫ్ సి ఐ మేనేజర్ శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు. మిల్లర్ల ప్రతినిధులు మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు సీఎంఆర్ డెలివరీని ఎక్కువ మొత్తంలో చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.





# కొనుగోళ్లను సకాలంలో పూర్తి చేయాలి



**భువనగిరి ప్రభాతవార్త:** జూన్ ఒకటవ తేదీలోగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేస్తామని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ తెలిపారు. బుధవారం ఆయన జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై మాట్లాడుతూ.. జిల్లాలో 323 ధాన్యం కొనుగోళ్ల ఏర్పాటు ద్వారా ఇప్పటి వరకు 2,82,330 మెటిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, 77 సెంటర్లలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి అయి మూసి వేయడం జరిగిందని, మిగతా 246 కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతి రోజు 320 లారీలు మిల్లులకు ధాన్యం తరలిస్తున్నాయని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు ఇబ్బంది లేకుండా హన్మకొండ జిల్లాకు పదివేల మెట్రిక్ టన్నులు, జనగాం జిల్లాకు 40 వేల మెట్రిక్ టన్నులు, రంగారెడ్డి జిల్లాకు పది వేల మెట్రిక్ టన్నులు, నల్లగొండ జిల్లాకు 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అక్కడి మిల్లులకు పంపిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన కేంద్రాలలోని హమాలీలను ఇతర కేంద్రాలకు పంపించి ధాన్యం త్వరగా మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు. జిల్లా సహకార శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ, మండల స్పెషల్ ఆఫీసర్లు, టీముల పర్యవేక్షణలో కొనుగోళ్లు వేగంగా జరుగుతున్నాయని, వ్యవసాయ అధికారులు ధాన్యం నాణ్యతలను పరీక్షించి గ్రేడింగ్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని, నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని, అదే విధంగా రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకొచ్చేలా అవగాహన కలిగించాలని తెలిపారు. 400 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించామని, కొనుగోలు కేంద్రాలలో 4వేల టార్పాలిన్స్ అందుబాటులో ఉన్నాయని, మరో వెయ్యి టార్పాలిన్స్ పంపిస్తామని, గన్నీ బ్యాగుల కొరత లేదని, మిల్లర్లతో తరచూ సమవేశమై అన్లోడింగ్ సమస్యలు రావద్దని, ట్రక్స్ త్వరగా పంపాలని, అవసరమైతే ప్రైవేట్ గోదాములలో స్టోరేజీ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించడం జరిగిందని, జిల్లాలో ఇంకా 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం లిఫ్ట్ చేయాల్సి ఉందని, జూన్ ఒకటవ తేదీ లోగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేస్తామని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తి చెయ్యాలి

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**తుర్కపల్లి ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలని రైతులకు సకాలంలో డబ్బులు జమ కావాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండాగే అధికారులను ఆదేశించారు. బుధవారం తుర్కపల్లి మండలం, ముల్కలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోళ్లను పరిశీలించారు. ధాన్యం తూకం పూర్తయినందున కేంరదంలో కొనుగోళ్లను ఈరోజే పూర్తి చేయాలని, కావలసిన లారీలను తీసుకొని ధాన్యం మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అనంతరం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ప్యాక్స్ కేంద్రాన్ని సందర్శించి కొనుగోళ్లను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వర్షాలు రానున్నందున రెండు రోజుల్లో ఈ కేంద్రంలో కొనుగోళ్లు పూర్తి చేసుకోవాలని, కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాలలోని హామాలీలను అదనంగా ఏర్పాటు చేసుకొని పూర్తి చేయాలని, ధాన్యం నాణ్యతా సరిగా ఉండేలా చూడాలని, ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేసి రైతుల ఖాతాలలో సకాలంలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, తహసిల్దార్ దేశ్యానాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అండర్ పాస్ పనులు వేగవంతం చేయాలి



**ఆలేరు ప్రభాతవార్త:** రైల్వే అండర్ పాస్ పనులు మరింత వేగవంతం చేయాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో జరుగుతున్న అండర్ పాస్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మాణ పనులు మరింత వేగవంతం చేసి మరో రెండు నెలలు బ్రిడ్జ నిర్మాణ పనులు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లకు చెప్పారు. అనంతరం ఐదో వార్డు నాలుగో వార్డు, మూడో వార్డులో ఉన్న సమస్యలను తెలుసుకొని మోరీలు, సీసీ రోడ్లు, లైట్లు, గత పది సంవత్సరాల నుంచి మౌలిక వసతులు కూడా గత ప్రభుత్వం ఆలేరు ప్రజలకు దూరం చేయడం చాలా బాధాకరం అని, త్వరలో ఎలక్షన్ కోడ్ అయిపోయిన వెంటనే ఈ సమస్యలు తీరుస్తామని, అలాగే ఐదో వాడు బ్రండు నర్సింలు విగ్రహం పక్కఉ మోరి సమస్య తెలుసుకొని అలాగే విద్యుత్ స్తంభాలు కూడా అక్కడ నుంచి షిఫ్ట్ చేయడానికి స్థానిక ఏఈ పిలిపించి ఆ స్థంభాలను అక్కడ నుంచి తొలగించే పని వెంటనే చేసి ఆ మూరి కూడా స్థూపం దగ్గరలో ఉన్న మోరిని వెంటనే కంప్లీట్ చేసి పైకప్పు వేయాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఎ.ఏజాజ్, వల్లపు ఉప్పాలయ్య, కుళ్ళ నర్సింహులు, జెట్టా సిద్ధులు, కౌన్సిలర్ గుత్తా శమంతకరెడ్డి, నీలం వెంకట స్వామి, కలకుంట్ల లోకేష్ పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర

కట్టంగూర్, మే 22,ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలల ప్రారంభానికి ముందే యూనిఫామ్స్‌ను అందజేయాలని లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని మండల మహిళా సమాఖ్యలో ఏర్పాటుచేసిన మహిళా శక్తి స్టిచ్చింగ్ సెంటర్‌ను ఆయన డిఆర్‌డిఓ నాగిరెడ్డితో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అనుగుణంగా దుస్తువులను సకాలంలో స్టిచ్చింగ్ చేసి అందించాలని, సరైన కొలతలతో స్టిచ్చింగ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా పలు సలహాలను,సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ శైలజ, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఎపిఎంలు జీడికల్లు,కస్పరాజు సైదులు, ఎపిఓ కడియం రాంమోహన్, సిసిలు వెంకన్న, కారింగు శంకర్, మల్లీశ్వరి, విఓ అధ్యక్షురాలు మంజుల, పద్మ,యామిని, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# తీర్మాన్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

## -స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య

*మిర్యాలగూడ, మే 22 ప్రభాతవార్త*

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీర్మాన్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని వికలాంగుల సంక్షేమశాఖ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య కోరారు. పట్టణంలోని గ్రంధాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)తో కలిసి బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ బిజెపి, బిఅర్ఎస్‌ల అభ్యర్థులు పట్టభద్రుల ద్రోహులన్నారు. పట్టభద్రుల అత్మబంధువు తీర్మాన్ మల్లన్నకు మొదటిప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. అత్యధిక మెజార్టీతో గెలిపించానలి కోరారు. దేశంలో కోట్ల మందికి ఉద్యోగ కల్పన చేసిందికాంగ్రెస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, పోలగాని వెంకటేష్‌గౌడ్, ఎంఎ సలీం, అరీఫ్, నాగునాయక్, మండల ప్రధానకార్యదర్శి బొంగరాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కరానికి కృషి చేస్తా, ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, మే 22 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)అన్నారు. పట్టణంలోని గ్రంధాలయంలో తాగునీటి సమస్యను గుర్తించి బుధవారం తాగునీటి కోసం ఫ్రీజ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రంధాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు ఎలాంటి సమస్యలున్నా విద్యార్థులకు తన దృష్టికి తీసుకరావాలన్నారు. పట్టుదలతో చదివి ఉద్యోగావకాశాలను పొందాలన్నారు. విద్యార్థులకు అర్టీఐ పుస్తకాలు పంపిణీ ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు రుణాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి. నాయకులుఅవుల దేవేందర్‌రెడ్డి, అర్టీఐ స్వచ్ఛంద కార్యకర్త సరికొండ రుషికేశ్వర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి

**బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి**

**-అసాధ్యమైన పనులను సుసాధ్యం చేసేది ప్రధాని మోడీ మాత్రమే**

**-మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్**

**-మాజీ సీఎం కేసీఆర్ లక్షల కోట్లు దోచుకున్నాడు**

**-పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆత్మీయ సమ్మేళనంలో రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్**

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి గెలుపు కోరుతూ బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంఎస్ఆర్ గార్డెన్‌లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబీసీ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అసాధ్యమైన పనులను సుసాధ్యం చేసేది ప్రధాని మోడీ మాత్రమేనని, దేశంలోనే మోడీని మించిన నాయకుడు లేడని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ లక్షల కోట్లు దోచుకొని సీఎం రేవంత్ రెడ్డికి చిప్ప చేతికి ఇచ్చాడని, రేవంత్ రెడ్డి చిప్ప చేత పట్టుకొని రూ.16లక్షల కోట్ల అప్పు తెచ్చాడన్నారు. కాంగ్రెస్ అమలు కానీ హామీలు ఇచ్చి కాలయాపన చేస్తూ ప్రజలను ఎన్నికల పేరా మరోసారి మోసం చేస్తుందని చెప్పారు. 2014లో దేశం పరిస్థితి ఎలా ఉండేదో విద్యావంతులందరికీ తెలుసునని ప్రధానిగా మోడీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత భారతదేశం అన్ని రంగాల్లో ముందుకు పోతుందని భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపే రోజు త్వరలోనే వస్తుందని అన్నారు. పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుక గుజ్జల ప్రేమేందర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పట్టభద్రులను అభ్యర్థించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ చింతల రామచంద్ర రావు, పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా శ్రీనర్సింహాస్వామి కళ్యాణం

*వలిగొండ, ప్రభాతవార్త :*

మండలంలోని వెంకటాపురం గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్యగిరిలక్ష్మీనర్సింహాస్వామి వారి దేవస్థానంలో శ్రీనర్సింహా జయంతి వేడుకల్లో భాగంగా బుధవారం భూదేవి సమేత నర్సింహాస్వామి కళ్యాణానికి అంగరంగ వైభవంగా దేవస్థాన అర్చక బృందం మంత్రోత్సవాలలో వందలాది మంది భక్తుల సమక్షంలో కనులవిందుగా నిర్వహించారు. కళ్యాణం సందర్భంగా భక్తుల హల్లాదం కోసం శివానంద లహరి భక్తబృందం (తొర్రూర్) వారిచే సామూహిక శ్రీ విష్ణు సహస్ర నామస్తోత్ర పారాయణం, శ్రీనృసింహాస్వామి స్తోత్ర పారాయణాలు చేయడం జరిగింది. స్వయంభు స్వామి వారికి లక్ష పుష్పార్చన, ఆశేష భక్త వాహినితో పల్లకీ సేవ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సల్యాధి మోహన్‌బాబు, అర్చకులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# గుజ్జల ప్రేమేందర్‌ను గెలిపించాలి

*మిర్యాలగూడ, మే 22 ప్రభాతవార్త*



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు కోరారు.పట్టణంలో కళాశాలలు, ప్రైవేట్, ప్రభుత్వ రంగ కార్యాలయాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో మోదీ సుపరిపాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి,బంటు సైదులు, పురుషోత్తంరెడ్డి, నాగిరెడ్డి, అశోక్‌రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మునీర్ అహ్మద్‌షరీఫ్ డాక్టరేట్‌కు ఎంపిక

*మిర్యాలగూడ, మే 22 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణానికి చెందిన డాక్టర్ మునీర్ డాక్టర్‌రేట్‌కు ఎంపికయ్యారు. ఈ అవార్డును వినూత్న అలోచనలు, ప్రతిభ, సృజనాత్మకవిభాగంలో డాక్టర్ మునీర్ అహ్మద్‌షరీఫ్‌కు డాక్టరేట్ ప్రధానం చేయనున్నట్లు అమెరికన్ ఈస్ట్ కోస్ట్ యూనివర్సిటీ నిర్వాహకులు డాక్టర్‌వపన్‌కుమార్‌భూట్, డాక్టర్ వెంకటేకగుంజం బుధవారం లేఖ ద్వారా ప్రకటించారు. ఈనెల 25న హైద్రాబాద్‌లోని తాజ్‌డెక్కన్‌లో డాక్టరేట్‌ప్రధానం చేయనున్నట్లు అహ్వాన పత్రాన్ని పంపించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డాక్టరేట్‌కు ఎంపిక కావడం అద ృష్టం గాభావిస్తున్నాన్నారు. తన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర నుండి డాక్టరేట్‌కు ఎంపిక చేసిన అమెరికన్ ఈస్ట్‌కోస్ట్ యూనివర్సిటీకి ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు. జనయేత్రి ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు అందిస్తామన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలంలో ఐకేసీ సెంటర్లలో ధాన్యం కొనుగోలు ధాన్యం కొనుగోలులో జాప్యం జరగడం వల్ల అకాల వర్షాలతోటి రైతులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాజాపేట తహసిల్దార్‌కి బుధవారం వినతిపత్రం అందజేసారు. రైతులకు బోనస్‌గా ఇస్తానన్న రూ.500లను తక్షణమే ఇవ్వాలని, రైతుల రుణమాఫీ చేయాలని, సబ్సిడీ ధరలపైన విత్తనాలు క్రిమిసంహారక మందులు సప్లై చేయాలని, నకిలీ మందులు విక్రయించే దుకాణాలపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కొల్లూరి రాజయ్య, రాజాపేట మండలం కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి లింగం పాల్గొని వినతిపత్రం సమర్పించారు. కరుణాకర్, పోశయ్య, దస్తగిరి, కర్ణాటక సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అమలుకాని హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది

- వడ్లు కొనే దిక్కు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు- ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి
- పట్టభద్రులు రాకేష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి- అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు





*చంద్రుగొండ, మే 22 - ప్రభాతవార్త:*
అధికారమే దాహంగా కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రమైన చంద్రుగొండతో పాటు తిప్పనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం కోసం అమలు కాని హామీలను మేనిఫెస్టోలో పొందుపర్చి ప్రజలను మోసం చేసిందని అన్నారు. రైతులు పండించిన వడ్లకు రూ.500 బోనస్ ఇస్తానని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే ఇస్తానని చెప్పడం సరికాదని అన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న గృహిణీలకు రూ.2500 మహాలక్ష్మీ పథకం ఇస్తానని చెప్పి మహిళలను కూడా మోసం చేశారని, నిరుద్యోగులకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మాట తప్పారన్నారు. మళ్లీ ఇలాంటి ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి ప్రజలు మోసపోవద్దని అన్నారు. ప్రజల కోసం గళం వినిపించే నేత రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దారా వెంకటేశ్వరరావు, మేడా మోహన్‌రావు, సత్యనారాయణ, నరుకుళ్ల వాసు, చాపలమడుగు రామరాజు, అప్పాజీ, గాదె లింగయ్య, సూర వెంకటేశ్వర్లు, కొండా, అంచ కృష్ణ, అంజనరావు, చిన్నం రామకృష్ణ, బీరకాయల వెంకటేశ్వర్లు, మల్లేష్, ప్రవీణ్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఎడవల్లి ప్రచారం

*కొత్తగూడెం, మే 22 - ప్రభాతవార్త:*





కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలం వేపలగడ్డలో ఉన్న అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజీలో మిత్రపక్షాలు బలపర్చిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపులో భాగంగా రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణ విస్తృతంగా ప్రచాంర నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అబ్దల్‌కలాం కాలేజీలో యాజమాన్యంతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎడవల్లి మాట్లాడుతూ... నిజాన్ని నిర్భయంగా ప్రశ్నించే నాయకుడు, స్నేహశీలి మృదు స్వభావి, తప్పును నిక్కచ్చిగా నిలదీసే వ్యక్తి మన మల్లన్న, మనం అందరం కూడా హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మన విద్యార్థుల కోసం, కాలేజ్ ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం మన కోసం పాటుపడతాడు, కష్టం వచ్చింది అంటే ఎక్కడికైనా వస్తాడు వారి కష్టాల్లో పాలుపంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి రాజశేఖర్, రాయల శాంతయ్య, ముత్యాల హనుమంతరావు, మండే వీరహన్మంతరావు, బీఎన్ చారీ, సాంబయ్య, కట్ట సోమయ్యలు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన నూతన గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 22 - ప్రభాతవార్త:*
నూతన గ్రంథాలయ ఛైర్మన్ డాక్టర్ మహ్మద్ రియాజ్ బుధవారం కొత్తగూడెం పర్యటనకు వచ్చారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అక్కడి నుంచి నిర్మాణ దశలో ఉన్న కొత్త గ్రంథాలయాన్ని సందర్శించారు. అనంతరం గ్రంథాలయంలో ఉన్న అభ్యర్థులతో అక్కడ ఉన్న ఇబ్బందులపై ఆరా తీశారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే గ్రంథాలయాల నవీనీకరణ చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని లైబ్రరీలను డిజిటల్ లైబ్రరీగా మారుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊకంటి గోపాలరావు, నాగ సీతారాములు, వారాహి అకాడమీ డైరెక్టర్ సురేష్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు లాల్‌సింగ్, వేణు, రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు రెండు నెలలు వేతనాలు వెంటనే అందించాలి



*రుద్రంపూర్, మే 22 - ప్రభాతవార్త:*
సింగరేణి వ్యాప్తంగా కేసీఎస్ అనే కంపెనీలో తాడ్వాటి షాంపూలర్సుగా పనిచేస్తున్నారు. రెండు నెలలుగా వారికి జీతభత్యాలు అందడం లేదు. ఈ విషయమై క్వాలిటీ జీఎం, క్వాలిటీ సీజీఎం, క్వాలిటీ ఎస్‌వోటు జీఎంలకు వినతి పత్రం సమర్పించారు. వారు సానుకూలంగా స్పందించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ మొగిలిపాక రవి, రమేష్, శ్యాం, నవీన్,హరిలాల్, దేవేందర్, రవిచంద్ర,వినోద్, వీరస్వామిలు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లాను రద్దు చేసే ఆలోచన విరమించుకోవాలి: కామేష్



*కొత్తగూడెం అర్బన్, మే 22 - ప్రభాతవార్త:*
పాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన జిల్లాను రద్దు చేసే ఆలోచన విరమించుకోవాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రద్దు చేస్తే ప్రజా ఉద్యమం చేపడతామని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పాలన సౌలభ్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లాలను కేసీఆర్ పై ఉన్న కోపంతో రేవంత్‌రెడ్డి కొత్త జిల్లాలను రద్దు చేస్తానని కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రజలను ఆందోళనకు గురి చేయడం సరికాదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పుట్టిన కొత్తగూడెం కేంద్రంగా ఏర్పాటైన జిల్లాను రద్దు చేసి ప్రజల ఆర్థిక వనరుల మీద దెబ్బ కొడతామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి, వంగా రవిశంకర్, సందెల సందీప్, తాటిపాముల హరికృష్ణ పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో గర్భిణీ ప్రసవం

*లక్ష్మీదేవిపల్లి, మే 22 - ప్రభాతవార్త:*



లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరం గ్రామంలో బానోత్ వాణి అనే 23 ఏళ్ల గర్భిణీకి పురిటినొప్పులు రావడంతో భర్త రమేష్ 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈఎంటీ కైక, పైలెట్ హరిశంకర్ కారుకొండ రామవరం చేరుకొని వానిని తీసుకొని ప్రథమ చికిత్స నిర్వహిస్తూ ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలో నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్‌లోనే కాన్పు చేయడం జరిగింది. బానోత్ వాణి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా వీరిద్దరిని రామవరం మాతాశిశు సంక్షేమ ఆస్పత్రిలో అడ్మిట్ చేయడం జరిగింది.

## మల్లన్న గెలుపు కోసం ప్రచారం

*రుద్రంపూర్, మే 22 - ప్రభాతవార్త:*



ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయంలో బుధవారం ప్రచారం చేశారు. నల్గొండ, వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు, ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని, మిత్రపక్షాలు బలపర్చిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిపించాలని కోరారు. జీఎం కార్యాలయంలోని పట్టభద్రులను కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎండీ రజాక్, గౌస్, భీముడు, సంగారావు సాగర్, కుమారస్వామి, ఎండీ సత్తార్‌పాషా, చిలక రాజయ్య, విప్లవరెడ్డి, వల్లాల శంకర్, లక్ష్మణరావు, మల్లికార్జున్, శ్రీనివాస్, గుత్తుల రవి, నాగ మోహన్, దేవేందర్, గోవర్ధన్, శంకర్, హరీష్, రమేష్, శివ, పాషా, రమేష్‌లు పాల్గొన్నారు.

## మల్లన్నకు మద్దతుగా సీపీఐ ప్రచారం

*కొత్తగూడెం టౌన్, మే 22 - ప్రభాతవార్త:*



పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ ం సీపీఐ పట్టణ నాయకుడు, సీపీఐ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయాల్లో ఓ టర్లను కలిసి తీన్మార్ మల్లన్న సీరియల్ నంబర్ 2పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, గద్దద నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, కోలపురి ధర్మరాజు, బోయిన విజయ్‌కుమార్, పోలోజు సత్యనారాయణ చారీ, సీపీఐ నాయకులు మాచర్ల శ్రీను, నేరెళ్ల రమేష్, యూసుఫ్, పిడుగు శ్రీను, దుర్గ, రాము, పవన్‌లు పాల్గొన్నారు.

# జిమ్ కేంద్రాన్ని శుభ్రపరిచిన పంచాయతీ సిబ్బంది

### వార్త పత్రిక కథనానికి స్పందన

పెన్‌పహాడ్,22మే,ప్రభాతవార్త:


వార్త
ఆకతాయిలకు అడ్డాగా జిమ్ సెంటర్
పెన్‌పహాడ్,18మే,ప్రభాతవార్త:

ఈ నెల 18న వార్త జాతీయ పత్రికలో "ఆకతాయిలకు అడ్డాగా జిమ్ సెంటర్" అనే కథనం ప్రచురింపబడటంతో స్పందించిన స్థానిక ఎస్ఐ పెరిక రవీందర్ బుధవారం జిమ్ కేంద్రాన్ని పరిశీలించి గ్రాంధాలయం,అంగన్వాడీ



కార్యాలయాల మధ్యన ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్‌లో ఆకతాయిలెవరూ ఉండవద్దని ,అలాంటివారు ఎవరైనా కనిపిస్తే తమ దృష్టికి తీసుకురావాలని , వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసులతో ప్రతిరోజు నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు బెల్ట్ షాప్ యజమానులు అప్రమత్తంగా ఉండాలని, లేని ఎడల తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. దీంతోపాటు గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రత్యేక అధికారి చౌరవతో జిమ్ కేంద్రాన్ని శుభ్రపరిచి జిమ్ సెంటర్‌ను వినియోగదారులకు అనుకూలంగా ఉంచారు. దీంతో స్థానికులు ఈ కథనాన్ని రాసిన వార్త పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్సీ రాకేష్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### మాజి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

నూతనకల్,22మే,ప్రభాతవార్త:

ఈ నెల 27న జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎనుగుల రాకేష్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తుంగతుర్తి మాజి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలు,పట్టభద్రుల సమావేశంలో పాల్గొని నాయకులకు ఎన్నికలకు సంబందించి దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులు ప్రతి ఒక్కరూ తెలంగాణలో జరిగిన ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, కెసిఆర్ చేసిన పనులను ఒక్కసారి నెమరు వేసుకొని తెలంగాణ అభివృద్ధికి పాటుపడిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరువవద్దని గుర్తు చేసి ఖచ్చితంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మీ మొదటి ప్రాధ్యాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ



పరిశీలకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలుగౌడ్, వైస్ ఎంపిపి జక్కి పరమేష్, తుంగతుర్తి మార్కెట్ కమిటి డైరెక్టర్ గాజుల తిరుమల రావు, నాయకులు సురేందర్ నాయక్, చూడి లింగారెడ్డి, కొచ్చర్ల బాబు, మహేశ్వరం మల్లిఖార్జున్,రేసు వెంకటేశ్వర్లు, గాడుదుల లింగరాజు, మొగుళ్ల వెంకన్న గౌడ్, బత్తుల విద్యాసాగర్, బత్తుల విజయకుమార్, వీరు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

త్రిపురారం,22మే,ప్రభాతవార్త:

మిర్యాలగూడ 250 కెవి విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మత్తుల దృష్ట్యా వినియోగదారులకు నాణ్యమైన ,మె రుగైన సేవలను అందించేందుకు మండలంలోని నాలుగు సబ్ స్టేషన్ పరిధిలో ఈ నెల 23న ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ (ఆపరేషన్) నాగిళ్ల రవీందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ మండలంలోని త్రిపురారం, నీలాయిగూడెం, మాటూరు ,పెద్ద దేవులపల్లి పరిధిలోని ఫీడర్ల కింద ఉన్న అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో ఆ సమయంలో అంతరాయం కలుగుతున్నందున విని యోగదారులు, ప్రజలు సహకరించాలన్నారు.



# రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

పెన్‌పహాడ్,22మే,ప్రభాతవార్త:

మండల పరిధిలోని దోసపహాడ్ మూసిలో అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను ఎస్ఐ పెరిక రవీందర్ బుధవారం పట్టుకుని సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల మండలం దాచారం,మిర్యాలగూడెం మండలం ఆలగడప గ్రామానికి చెందిన ట్రాక్టర్లను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే వాల్టా చట్టం కింద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

మోత్కూర్ ప్రభాతవార్త:

నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన గెలుపు కొరకు బుధవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్ర గౌడ్ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గం పర్యవేక్షకులు టి.రవితో కలిసి పట్టభద్రులు ఇంటింటికి తిరుగుతూ మొదటి ప్రాధాన్యత ఓటు మల్లన్నకి పట్టభద్ర ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు మందలు సురేష్, కారుపోతుల వెంకన్న, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పురుగుల నర్సింహ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గనగని నరసింహ, రాజు, గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోమటి మచ్చగిరి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మున్సిపాలిటీ కన్వీనర్ శేఖరాచారి, యూత్ కాంగ్రెసన మండల నాయకులు అనిల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం నరేందర్ రెడ్డి, శ్రీను, నర్సింహ, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా పట్టణ నూతన కమిటీ నియామకం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భారతీయ జనతా ఓబీసీ మోర్చా భువనగిరి పట్టణ శాఖ అధ్యక్షులు కట్కమోజు ఉషాకిరణ్ భువనగిరి పట్టణ ఓబీసీ మోర్చా నూతన కమిటీని బుధవారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా చీమల మహేష్, రాచమల్ల శ్రీకాంత్, పెంటబోయిన నాగరాజు, ప్రధాన కార్యదర్శులుగా కల్లూరి జహంగీర్, వంతు సన్నీ, కార్యదర్శులుగా దిడికాడి మహేష్, బోడ సంపత్, నీలం శరత్, కోశాధికారిగా పెదగాని శ్రీధర్, అధికార ప్రతినిధిగా చింతల భరత్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం నేటితో వర్తిస్తుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.




# తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

మోతె,22మే,ప్రభాతవార్త:



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి ,జెడ్పీటిసి పుల్లారావులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కూడలి, సర్వారం,బురకచర్ల రావిపహాడ్,తదితర గ్రామాల్లో మండల కాంగ్రెసన పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులందరూ అండగా ఉండాలన్నారు. అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో పని చేసిన మాదిరిగానే ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పట్టభుద్రులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మోతె,22మే,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న 1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం మండల కేంద్రంలోని స్వస్తిక్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు దాదాపు 27 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను ,జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. నాడు విద్యాబుద్దులు నేర్పిన ఉపాద్యాయులను సాదరంగా ఆహ్వానించారు. విద్యార్థిని విద్యార్థులు ఏయే రంగాలలో స్థిరపడ్డారో ఒకరికి ఒకరు తెలుపుకున్నారు. ఆటపాటలు,ఆనందోత్సాహాల మధ్య కేరింతలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉపాద్యాయులను శాలువాలు,పూలమాలలతో సత్కరించి షీల్డ్‌లను అందజేశారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

నూతనకల్,22మే,ప్రభాతవార్త:



వరంగల్,ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులందరూ కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపి ంచాలని నూతనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల,ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు గళం ఎతినత నిరసించి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికి కృషి చేసిన తీన్మార్ మల్లన్నను పట్టభద్రులంతా ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# తూటిలో యువకుడికి తప్పిన ప్రాణగండం విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం

**ఆగ్రహంతో సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన గ్రామస్తులు**

**-సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశం**

*గుండాల, ప్రభాతవార్త :*



విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యంతో ఓ నిండు ప్రాణం బతికి బయటపడ్డ సంఘటన బుధవారం గుండాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే గుండాల మండల కేంద్రానికి చెందిన అన్నపర్తి ప్రవీన్ అనే వ్యక్తితో మండల కేంద్రంలో నెలకొన్న విద్యుత్ మరమ్మత్తులు నిమిత్తం కరెంటు స్థంబాలను ఎక్కించారు. వాస్తవంగా విద్యుత్ మరమ్మత్తులు చేసే సందర్భంలో సంబంధిత అధికారులు సబ్ స్టేషన్‌లో ఎల్‌సీ తీసుకున్నారు. వాస్తవంగా ఎల్‌సీ తీసుకున్న విద్యుత్ మరమ్మత్తులోనే ఒకే స్థంభంపై రెండు రకాల ఫ్లీడర్‌ల విద్యుత్ సరఫరాను జరుగుతున్న విషయాన్ని మర్చిపోయి మరమ్మత్తులు చేపట్టేందుకు అన్నపర్తి ప్రవీన్ విద్యుత్ స్థంభం విద్యుత్ ఘాతానికి గురై కింద పడ్డారు. స్పృహ తప్పి పోయిన ప్రవీణ్‌ను హుటాహుటిన మెరుగైన వైద్య సేవల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఓ నిండు ప్రాణం బలైపోయే సంఘటన పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని స్థానికులు పార్టీల తారతమ్యం లేకుండా అఖిల పక్షాల నేతలు విద్యుత్ సబ్ స్టేషన్ ముందు బైఠాయించి ట్రాన్స్‌కో అధికారుల పనితీరుపై దుమ్మెత్తి పోశారు. ఒక దశలో పరిస్థితి చేయిదాటే వాతావరణం కనిపించడంతో సబ్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది గదుల్లోకి వెళ్ళి దాచుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. సమాచారం తెలుసుకున్న మోత్కూరు ఏడీఈ బాలునాయక్ సంఘటన స్థలానికి చేరుకుని విద్యుత్ షాక్ సర్క్యూట్‌కు గురైన ప్రవీన్ కుటుంబానికి మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన కారులు ఆందోళన విరమించారు. ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకోపోయిన సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకుని బాధితుడిని ఆదుకోవాలని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు ఎం.డీ ఖలీల్, మద్దెపురం రాజు, కొడపర్తి భాస్కర్, అనపర్తి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని భారీ మెజార్టితో గెలిపించాలి

## ఏ.వి.కిరణ్ కుమార్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*




నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు ఆధ్వర్యంలో పలు వార్డులలో న్యాయవాద పట్టభద్రులను, కలిసి ఓట్లను అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ మాట్లాడుతూ.. విద్యా వంతుడు ప్రభుత్వంతో మాట్లాడి, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రైవేట్ డిగ్రీ కళాశాలల సమస్యలు, ప్రభుత్వం వద్ద పెండింగ్ ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయడం పాఠశాలల సమస్యలు పరిష్కారం ఇవన్నీ సాధ్యం కావాలంటే పట్టభద్రులు ఆలోచించి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అలాగే పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. స్నేహ శీలి, విద్యవంతుడు, ప్రశ్నించే గొంతుక, బిట్స్ పీలానిలో గోల్డ్ మెడల్ సాధించిన వ్యక్తి రాకేష్ రెడ్డి అని కొనియాడారు. అదేవిదంగా ఆపదలో విద్యార్థులను సామాన్య ప్రజలను సైతం ఆదుకున్న ఆపద్బాంధవుడు అని అటువంటి మేధావిని పట్ట భద్రులందరు గుర్తించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు బబ్లూ ఇస్మాయిల్, బర్రె రమేష్, పట్టణ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాగారం సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళ్లపై ఏర్పడే పుండ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*భువనగిరి ప్రభాతవార్త:*




కాళ్లపై ఏర్పడ్డ పుండ్లపట్ల అశ్రద్ధ చేయకుండా సకాలంలో వైద్య సేవలు పొందాలని యశోధ హాస్పిటల్ సీనియర్ వాస్కులర్, ఎండో వాస్కులర్ సర్జన్స్ డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ భవిన్, ఎల్.రామ్‌లు నల్నుఆరు. ఎండో వాస్కులర్ వ్యాధిపై భువనగిరిలో జరిగిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. షుగర్ వ్యాధి గ్రస్తులకు కాళ్లపై ఏర్పడిన పుండ్లను జాగ్రత్తగా చేయకుండా యశోధ హాస్పిటల్, సికింద్రాబాద్ వారిని సంప్రదించాలని డాక్టర్ కోరారు.. షుగర్ వ్యాధిగ్రస్తునికి ప్రత్యేకమైన చికిత్స అందిస్తామన్నారు. ఈ వ్యాధితో బాధపడుతున్న బిక్షపతి 76 సంవత్సరాల పేషెంట్ ఎడమ కాలు డయాబెటిక్ ఫూట్ ఇన్ఫెక్షన్, వెట్ గాంగ్రిన్(కాలు నల్లగా మారిపోవుట) వ్యాధితో యశోద హాస్పిటల్స్‌కి వచ్చారని, బిక్షపతి షుగర్ వ్యాధిగ్రస్తుడు కాలుపై ఏర్పడిన పుండును పట్టించుకోకుండా చిన్నాచితక హాస్పిటల్‌కు వెళ్లి విసిగిపోయిమెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌ని సంప్రదించగా బిక్షపతి బయట వేరే డాక్టర్లు అతని ఎడమ కాలు తీసివేయాలని చెప్పారని, యశోద హాస్పిటల్ సీనియర్ వాస్కులర్, ఎండో వాస్కులర్ సర్జన్స్ డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ భవిణ్.ఎల్.రామ్ పరీక్షించి వ్యాధి తీవ్రతను గుర్తించి దానికి డిబ్రెడ్ బెంట్ చేసి ఆ వేలు మాత్రమే తొలగించి, పాపి లిటీయల్, టిబియల్ ఆంజియోప్లాస్టీ అను ఆధునిక ఎండో వాస్కలర్ మెరుగైన చికిత్స అందించి వ్యాధిని నయం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం బిక్షపతి కాలు పుండు మానిపోయి ఆ పేషెంట్ స్వతంత్రంగా తన కాలు మీద నిలబడి తన పనులు తాను చేసుకుంటూ సంతోషకరమైన జీవితాన్ని కుటుంబం మీద ఆధారపడకుండా జీవిస్తున్నారన్నారు. ఈ వ్యాధి సోకిన వారు వెంటనే యశోద హాస్పిటల్‌కు సంప్రదించితే వ్యాధిగ్రస్తులకి మెరుగైన చికిత్స అందించి త్వరగా కోలుకునే విధంగా యశోద హాస్పిటల్‌లో మెరుగైన ఆధునిక వైద్యం అందించినట్లు ఆయన తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత అందించిన ఏజేఆర్ ఫౌండేషన్

*వలిగొండ, ప్రభాతవార్త :*

మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి నర్సింహా ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహిస్తుండగా గుండెపోటుతో మృతిచెందగా అదే గ్రామానికి చెందిన ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ జంగారెడ్డి అతని కుటుంబసభ్యులకు రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మృతుని మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# యాద్రాద్రి భువనగిరి

# వార్త

# దశరధను పరామర్శ

*ఆలేరు ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపల్ పరిధిలో బహదూర్ పేటలో ఇటీవల బహదూర్ పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ భార్య జంపాల సుజాత అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకుని బుధవారం డిసిసిబి చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కౌన్సిలర్ రాయపూరం నర్సింహులు, ఏఎంసి డైరెక్టర్ కుండే సంపత్, వట్టిపల్లి మొగలి మల్లయ్య, వస్పరి మల్లేష్, సంపత్, రాయపురం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం

*గుండాల ప్రభాతవార్త:*



వెల్మజాలలో నిర్మిస్తున్న శివాలయానికి గుండాల మండలం తురకలషాపుల గ్రామానికి చెందిన ఉప్పుల రాము యాదవ్ ఆర్థిక సాయం అందించారు. మండలంలోని వెల్మజాల గ్రామంలో గ్రామస్తులు గ్రామ సమీపంలో ఉన్న శివాలయాన్ని దాతల సహకారంతో నూతన గుడి నిర్మాణం కోసం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరిస్తున్నారు. అందులో భాగంగా తుర్కలషాపురం గ్రామానికి చెందిన గ్రామ పెద్ద గొల్ల ఉప్పుల రాము గుడి నిర్మాణం కోసం రూ.51వేలు విరాళంగా అందించారు. ప్రకటించి తన వంతు సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీ సంఘీ వేణుగోపాల్, మాజీ సర్పంచ్ సంగి బాలకృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ దాస ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపి ం చాలని గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కిరణ్ గౌడ్‌లు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోవు పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలకుంట్ల బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

హుజూర్‌నగర్‌టౌన్,మే22,ప్రభాతవార్త

మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని జిల్లా వ్యవసాయ కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో వ్యవసాయ కార్మికసంఘం ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు వైఫల్యం చెందారని విమర్శించారు. కూలీలు పనిచేసే చోట ఓఆర్ఎస్, త్రాగునీరు, మజ్జిగ అందుబాటులో ఉంచాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 2.,61,106 మంది కూలీల జాబ్‌కార్డులు ఉన్నాయని వేతనాలు వారికి రూ. 257 నుండి రూ. 272కు పెంచారని ఈ మొత్తం వారికి సరిపోదని రోజుకు రూ. 600లు చెల్లించాలని గతంలో ఎన్నో ధర్నాలు, ఉద్యమాల చేసిన పాలకులకు చలనం లేకుండా పోయిందన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికి రూ. 10లక్షల ఎక్స్‌గ్రేషియ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర రైతు



సంఘం నాయకులు జక్కుల రమేష్, మామిడి నర్సయ్య, కొట్టుబాబు, ఊదర వెంకన్న, వట్టేపు రామయ్య, యం.కోటయ్య, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

# విధులకు సక్రమంగా హజరు కానందున షోకాజ్ నోటీసులు జారీ

నేరేడుచర్ల,మే22, ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె వైద్యాధికారి సీతామహాలక్ష్మీ విధులకు సక్రమంగా హజరు కానందున షోకాజ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి కోటాచలం తెలిపారు. బుధవారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కే ంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పెంచికల్ దిన్నె వైద్యాధికారి సీతామహాలక్ష్మీ మంగళవారం, బుధవారం ఎలాంటి సమాచారం లేకుండా విధులకు హాజరు కాలేదని నేడు ఆరోగ్య కేంద్రాని న్ సందర్శించి విచారణ జరపగా వైద్యాధికారి సీతామహాలక్ష్మీ సక్రమంగా విధులకు హజర్ కావడం లేదని వెల్లడైందని దీనితో ఆమెకు షోకాజ్ నోటీస్‌లకు సిఫారస్ చేసినట్లు తెలిపారు. అదే విధంగా అనుమతి లేని ల్యాబ్‌లను సీజ్ చేసినట్లు తెలిపారు. చింతలపాలెం, పాలకీడు మండలాలకు వైద్యాదికారుల నియామకానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుప్రతులలో ప్రసవాల సంఖ్యను పెంచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వ ఆసుప్రతులలో 62శాతం ప్రసవాలు జరుగుతున్నట్లు తెలిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, వైద్యశాలల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటున్నాయని, ప్రజలు ప్రస్తుతం వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు పున్న నాగిని, సౌమ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ జడ అంజి మాతృమూర్తి అకాల మరణం

## - పరామర్శించిన ఆర్ఎంపీ నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్,మే22,ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు జడ అంజియాదవ్ మాతృమూర్తి జడ బంగారమ్మ(68) అనారోగ్యంతో అకాల మరణం చెందడంతో ఆర్ఎంపీ, పీయంపీ హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు ఎస్‌కే. మన్సూర్‌అలీ, ఎస్‌కే. బాబు బుధవారం ఆమె పార్థివదేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం జడ అంజి యాదవ్‌ను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకురాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆత్కూరి శ్రీనివాస్ , షేక్ మీరా, మోయినుద్దిన్, పాల్వాయి గమానియల్, తోట ప్రకాష్, పాలోజు బ్రహ్మం, బూర నాగరాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

నేరేడుచర్ల,మే22, ప్రభాతవార్త



జూన్ 2,3వ తేదిలలో సూర్యపేట జిల్లా కేంద్రంలో ప్రగతిశీల మహిళ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ పీవోడబ్ల్యు సంఘం అధ్యక్షురాలు సీహెచ్ లక్ష్మీ, ప్రధాన కార్యదర్శిని పావనిలు పిలుపునిచ్చారు. బుధవారం నేరేడుచర్లలో శిక్షణా తరగతులకు సంబంధించిన కరప్రతాన్ని వారు విడుదల చేశారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ మహిళ సమస్యల పరిష్కారం కోసం పీవోడబ్ల్యు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సమాజంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని ఇందులో పాల్గొని ఈ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రేష్మా, నాగమణి, నర్సమ్మ, ఫాతిమ,ఫర్వీన్, జ్యోతి, నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# మార్షల్ ఆర్ట్స్‌లో నేరేడుచర్ల విద్యార్థుల ప్రతిభ

నేరేడుచర్ల,మే22, ప్రభాతవార్త



గోవా ఇండోర్ స్టేడియంలో ఈనెల 19న జరిగిన షోటోఖాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ని ర్వ హించిన మార్షల్ ఆర్ట్స్ 2024 చాంపియన్ షీప్‌లో నేరేడుచర్లకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటి గోల్డ్‌మెడల్స్ సాధించారు. పట్ట ణంలోని బోడయ్యగూడెంకు చెందిన కుంకునూరి నాగేశ్వర్‌రావు-శివకుమారిలకు జన్మించిన కుంకునూరి రేణుసుప్రియ (11) కుంకునూరి కార్తీకేయసిద్దార్థ్ (9)లు అండర్ 12విభాగంలో పాల్గొని ప్రతిభ చాటి గోల్డ్‌మెడల్ సాధించారు.ఈ టోర్నమెంట్‌లో 15రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా వీరు కాటాలో గోల్డ్‌మెడల్,ఫైట్‌లో సీల్వర్ మెడల్స్ గెలుపొందారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులను కోచ్ సాయి, పట్టణ ప్రజలు అభినందించారు.

# హుజూర్ నగర్ వార్త

# బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలి

## - నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా శ్రీలతరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్,మే22,ప్రభాతవార్త



ఉమ్మడి నల్గొండ-వరంగల్-ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ చల్లా శ్రీలతరెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులను కలిసి బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. నరేంద్రమోడీ నాయకత్వాన్ని సుస్తిర పాలన చూసి ప్రశ్నించే గొంతుకైన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ అరుణ్‌రెడ్డి, అసెంబ్లీ కోఆర్డినేటర్ అంబళ్ళ నరేష్ గౌడ్, దేనుమకొండ రామరాజు, గుండా గోపి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సీఐ ప్రమోషన్ పొందిన సురేష్‌బాబుకు సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్,మే22,ప్రభాతవార్త

సీఐగా ప్రమోషన్ పొందిన సురేష్‌బాబుకు బుధవారం తోటి మిత్రులు హుజూర్‌నగర్‌లో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మిత్రబృంధం మాట్లాడుతూ ఎన్ఎస్పీ క్యాంపు పాఠశాలలో 10వ తరగతి వరకు కలిసి చదివిన మిత్రుడు సురేష్‌బాబు, సీఐగా పదోనతి పొంది జగిత్యాలలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే సీఐలుగా పనిచేస్తున్న మిత్రులు బొల్లెద్దు సురేష్‌బాబు, ధరావత్ నాగార్జున, నకిరెకంటి కరుణకుమార్‌లు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సైదులు, సైదిరెడ్డి, నాగేశ్వర్‌రావు, సత్యనారాయణ, బోస్, నరసింహారావు, సందీప్, వెంకన్న, వెంకటేశ్వర్లు, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి వారికి ఘనంగా లక్ష కుంకుమార్చనలు

మేళ్ళచెరువు, మే22,ప్రభాతవార్త

మేళ్ళచెరువు, మండలంలోని వెంకటరామపురం గ్రామంలో అలాగే మండలంలోని పలు దేవాలయాలలో బుధవారం శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి వారికి జయంతి కార్యక్రమాలలో భాగంగా లక్ష కుంకు మా ర్చన లు,పుష్పార్చనలు, అభిషేకాలు , హారతులు, ఎదురుకోళ్ళ మహో త్సవం, దైవనామస్మరణ, భజనలు, గరుడ సేవలు, శేషార్చనలు, పూజలు, అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలో నరగిరినాథుని రంగబట్టాచార్యులు, రాధాకృష్ణమూర్తిశర్మ, శివ విష్ణువర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, బానుకిరణ్‌శర్మ, ప్రసాదచార్యులు, మోహానకృష్ణమ చార్యులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# మూడు క్వింటాళ్ల 60కేజీల నల్లబెల్లం పట్టివేత



కొండమల్లేపల్లి, మే 22 ప్రభాతవార్త:
మూడు క్వింటాళ్ల 60కేజీల నల్లబెల్లం, 80కేజీల పట్టికను ఆటోలో అక్రమంగా తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామూ ్మర్తి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం తెల్లవారుజామున వద్దిపట్ల గ్రామానికి చెందిన రమావత రాజు హైదరాబాద్ నుండి ఆటోలో నాటు సారా తయారు చేసినటు వంటి మూడు క్వింటాళ్ల 60కేజీల నల్లబెల్ల్ం, 80కేజీల పట్టికను అక్రమంగా హైదరాబాద్ నుంచి వద్దిపట్లకు తరలిస్తుండగా పోలీసులకు అందిన సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున స్థానిక హైదరాబాద్ కొండమల్లేపల్లి రహదారిపై కాపుగాసి ఆటోను పట్టుకుని ఆటోను, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకని నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. ఎవరైనా నాటు సారాయిని తయారు చేసినటు వంటి నల్ల బెల్లం పట్టికను విక్రయిస్తే వారిపై చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్‌పై అవిశ్వాసం

**-సంఘాన్ని దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపణ**

**-జిల్లా డిసిఓ జిల్లా అధికారి ప్రవీణ్ కుమార్‌కు వినతి**

**-అవినీతి ఆరోపణలు.. అందులో నిజం లేదు .. చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి**

మోత్కూర్ ప్రభాతవార్త :
మోత్కూరన సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి సహకార సంఘ




చైర్మన్‌గా ఉండి సంఘాన్ని దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడని సంఘ మెజార్టీ సభ్యులు మంగళవారం సాయంత్రం యాదాద్రి భువనగిరి జిల్లా డిసిఓ జిల్లా అధికారి ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వివరాల్లోకి వెళితే మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కావడంతో అధికార కానంరగెస్ పార్టీ సింగిల్ విండో చైర్మన్ హస్త గతం చేసుకోవడానికి గత కొద్ది రోజులుగా తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తుంది. అందులో భాగంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు డైరెక్టర్లను, బీజేపీ పార్టీకి చెందిన ఒక డైరెక్టర్ కలిపి కాంగ్రెస్ నాలుగుతో కలిపి మొత్తం తొమ్మిది మంది డైరెక్టర్లతో చైర్మన్ దించడానికి మంగళవారం డిసిఓ జిల్లా అధికారికి కాపీని అందజేశారు. చైర్మన్‌పై పలు ఆరోపణలు చేస్తూ సంఘాన్ని దుర్వినియోగపరచారన పలు అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ అవిశ్వాసం పెడుతూ జిల్లా అధికారి వినతిపత్రం అందజేశారు. రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టి మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ సత్తగస్తం చేసుకుంది. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ మాజీ చైర్మన్, యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, కుమారుడు మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డిపై అవిశ్వాసం పెట్టి సింగిల్ విండోను కాంగ్రెస్ హస్తగతం చేసుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తుంది. అందులో భాగంగానే అవిశ్వాసం పెట్టినట్లు పలు ఆరోపణలు చేశారని పలువురు అనుకుంటున్నారు.



## అవినీతి ఆరోపణలు నిజం లేదు

-కంచర్ల అశోక్ రెడ్డి తీవ్ర ఖండన

మోత్కూర్ సహకార సంఘం బ్యాంకులో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగలేదని సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం సింగిల్ విండో కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తనపై చేసిన ఆరోపనలు ఏ మాత్రం నిజం లేదని భవనం పేరా 50 లక్షలు డ్రా చేశారని, చేసిన ఆరోపణలో వాస్తవం లేదని, భవన నిర్మాణానికి రూ.65లక్షల అంచనాతో రూ.42,50,000 ఎంబి రికార్డ్ చేశారని, కేవలం రూ.39 లోలు మాత్రమే చెల్లించారని ఆయన వివరణ ఇచ్చారు. పెట్రోల్ బంకులో లీజుకు తీసుకున్న దానికి నెలకు రూ.10వేలు మాత్రమే అద్దె చెల్లిస్తున్నామని, రూ.20వేలు అనే మాట అవాస్తమని, చిరు వ్యాపారులకు సంఘ తీర్మానం మేరకే లోన్లు ఇచ్చామని, స్వార్ధ ప్రయోజనాలు అందులో ఏమాత్రం లేవని ఆయన అన్నారు. రూ.7లక్షలను మార్క్ ఫెడ్‌కు చెల్లించామని చేసిన ఆరోపణ కూడా అవాస్తవమని, తన తండ్రి కంచర్ల రామకృష్ణారెడ్డి నిస్వార్ధంగా మూడు పర్యాయాలు సింగిలన విండో చైర్మన్‌గా పనిచేశారని, ఏ ఒక్కరోజు సంఘాన్ని, సంఘ సభ్యులను గాని తమ స్వార్ధ ప్రయోజనాలకు వాడుకోలేదని ఆయన తెలిపారు. తన తండ్రి పనిచేసినప్పటి నుంచి రూ.60లక్షలు నష్టంలో ఉన్న సంఘాన్ని రూ.2కోట్ల వరకు లాభాలు వరకు నడిపించాయని ఆయన తెలిపారు. భూమి ఉన్న సంఘ సభ్యులకు కాకుండా భూమి లేని వారికి బి గ్రేడ్ కింద సభ్యత్వాలు ఇచ్చి ఉపాధి కల్పించడానికి చిరు వ్యాపారంలో ఇచ్చామని ఆయన వివరణ ఇచ్చారు. తమ జీవవితమంతా సభ్యుల కోసం సంఘాన్ని కాపాడడం కోసమే పనిచేశామని ఆయన అన్నారు. 21 బి చట్టం కింద పాలకవర్గ సమావేశాలకు మూడుసార్లు సమావేశానికి హాజరుకాని సభ్యులు బయ్యని చంద్రశేఖర్, ఆకుల వెంకటేశాయని సభ్యత్వం రద్దు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో సంఘ డైరెక్టర్లు పురుగుల మల్లయ్య, పద్మారెడ్డి, రాములు పాల్గొన్నారు.

# మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

శాలిగౌరారం ప్రభాతవార్త:
2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి 8వ తరగతి విద్యార్థులకు డిసెంబర్ 10వ తేదీన నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్‌కు నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండలంలోని వల్లాల మోడల్ స్కూల్ విద్యార్థులు దండెంపల్లి నికేష్, పాక శ్రీవిద్య అర్హత సాధించారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాగిణి తెలిపారు. ఈ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ.12వేల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు అందజేస్తారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ రాగిని, వైస్ ప్రిన్సిపాల్ చిరంజీవితో పాటు ఉపాధ్యాయులు శీలం భద్రయ్య, గోగుల శ్రీనివాస్, వేణు, అనిత, సహన, మాయ, జ్యోతి, జే.బున్నిసా బేగం, యూనస్, తండ ఆంజనేయులు, బొడ్డు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు








# మృతురాలు కుటుంబానికి మందకృష్ణ పరామర్శ

నాగారం, మే 22, ప్రభాతవార్త:



విహెచ్పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసిం సోదరి మండల పరిధిలోని ఢీకొత్తపల్లి గ్రామానికి చెందిన చింతలచెరువు సైదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం ఎమ్మెస్పీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మృతురాలి కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటంబ సభ్యులు పరామర్శించారు. ఆయన వెంట ఎంఎస్పి ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ జిల్లా నాయకులు రాంబాబు వెంకన్న స్వామి సోమేష్ సతీష్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యల పోరాడే వ్యక్తి తీన్మార్ మల్లన్న

తుంగతుర్తి, మే 22 ప్రభాతవార్త:



ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి, గత ప్రభుత్వంలో జరిగిన ఆరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజ ల ముందు ఉంచి నిజమైన జర ్నలిస్టుగా పేరు ప్రతిష్టలు సాది ంచిన తీన్మార్ మల్లన్నను గెలిపి ంచాలని గ్రామం పార్టీ సీనియర్ నాయకులు వెలిశాల శేఖర్ అన్నారు. ఈ మేరకు ప్రజా సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన తీన్మార్ మల్లన్నను ఎఎ ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించి మండలికి పంపినట్లయితే సమాజానికి ఎంతో ఉపయోగపడుతారని అన్నారు. ఈనెల 27న జరిగే ఎమ్మెలీ ్స ఎన్నికల్లో ప్రత ఒక్క ఎన్ఎస్‌యుఐ యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికులులాగా పనిచేస్తూ తీనా ్మర్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# అందుబాటులో జీలుగు విత్తనాలు

**-ఏవో గోపినాధ్**

మోత్కూర్ ప్రభాతవార్త:
జీలుగు విత్తనములు రైతు సేవా సహకారసంఘం మోత్కూరులో అందుబాటులో ఉన్నవని ఏవో గోపి నాధ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసక్తి కలిగిన రైతులు వారి పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ప్రతులను తీసుకెళ్లగలరని, 30 కిలోల జీలగ విత్తనం సంచి ధర రూ.1116 అని పేర్కొన్నారు.

## మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు అర్ధరహితం

–కాంగ్రెస్ నాయకులు గింజుపల్లి రమేష్



**అనంతగిరి ప్రభాతవార్త:** మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని అనంతగిరి కాంగ్రెస్ మండల నాయకుడు గింజుపల్లి రమేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం రేసులో ఉన్నానని చెప్పడానికి మంత్రి ఉత్తం కమార్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు పంపించారని అర్ధంలేని ఆరోపణలు చేయడం, నిజాయితీగల మంత్రి ఉత్తమం కుమార్ రెడ్డిపై నిందలు వేయడం తగదన్నారు. దేశ సేవ చేసిన వ్యక్తిపై ఎటువంటి చిల్లర ఆరోపణలు మానుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తున్న మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిపై కావాలని పనిగట్టుకుని బీజేపీ పార్టీ వారు విమర్శలు చేస్తున్నారని, ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి చెప్పాలని డిమాండ్ చేశారు.

## రాకేశ్ రెడ్డి గెలుపు కోసం

ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

*నార్కట్‌పల్లి, మే 22 ప్రభాతవార్త*



ఈ నెల 27న జరుగబోవు నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి ఎనుగుల రాకేశ్ రెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. బుధవారం నార్కట్‌పల్లిలోని హోటల్ వివేరాలో ఏర్పాటు చేసిన నకిరేకల్ నియోజకవర్గ బూత్ స్థాయి నాయకుల సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ కార్మిక విభాగం నేత రాంబాబు యాదవ్, స్థానిక మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యతో కలిసి పాల్గొన్నారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులను కలిసి బిఆర్ఎస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరాలని సూచించారు. తెలంగాణ గళం వినబడాలంటే బిఆర్ఎస్ ప్రాతినిధ్యం యొక్క ఆవశ్యకతను వివరించాలని అన్నారు.



## ఘనంగా లక్ష్మీ నరసింహుని పూజలు

*మునగాల ప్రభాతవార్త:*



మండల పరిధిలోని రేపాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జయంతి సందర్భంగా పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చివలూరి రామకృష్ణ చార్యులు హోమం శాంతి పూజ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సారిక, చిన్న రామయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి జన్మదిన వేడుకలకు తరలిరావాలి

–బత్తుల ఉషయ్య

*నార్కట్‌పల్లి, మే 22 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఆర్అండ్‌బి , సినిమాటోగ్రఫి శాఖ మంత్రి వర్యులు తమ ప్రియతమ నేత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా నార్కట్‌పల్లి పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఉదయం 8 గంటలకు నిర్వహించబోయే జన్మదిన వేడుకలకు మండలంలోని అన్ని గ్రామాల మరియు పట్టణ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ మరియు అనుబంధ సంఘాల కార్యకర్తలు అందరూ సకాలంలో హాజరుకావాలని మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆకట్టుకున్న పూర్వ విద్యార్థుల

ఆత్మీయ సమ్మేళనం

*చౌటుప్పల్, మే 22 ప్రభాతవార్త*



చౌటుప్పల్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1983–84 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం కన్నుల పండుగగా నిర్వహించారు. సుమారు 70 మంది పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు వేధికను పంచుకుని తమ చిన్ననాటి జా ్ఞపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పించిన గురువులను వేడుకలకు ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎండి.ఇస్మాయిల్, వీరమల్ల శ్రీమన్నారాయణ, స్వామిగౌడ్, ఊడుగు వెంకటేశంగౌడ్, పోలోజు భాస్కరాచారి, మునగాల తిరుపతిరెడ్డి, ఎన్నెపల్లి నర్సిరెడ్డి, పాశం రఘుపతి, ఎస్‌కె.జానీపాషా, రాజపేట అశోక్, బొబ్బిళ్ల ధనేష్, ఎండి.ఉస్మాన్ పాషా, జగదీష్, ముజీబ్, మహాలక్ష్మీ, జయమ్మ, మేనమ్మ, పద్మ, పద్మజ, సంధ్యారాణి, జ్యోతి, శోభారాణి తదితరులున్నారు.

## నేత్రనందపర్వంగా యాదగిరీషుని జయంతోత్సవాలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శ్రీస్వామి వారి జయంతోత్సవాలు నేత్రనందపర్వంగా సాగుతున్నాయి. బుధవారం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీనృసింహ జయంతి మహోత్సవంలో భాగంగా నిత్యారాధనలు, మూలమంత్ర జపములు, లక్ష్మీసూక్త, శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణంలు వైభవోపేతంగా ప్రధానార్చకులు, ఉపప్రధానార్చకులు, అర్చకులు, వేద పండితులు, పారాయణీకులు తెలిపారు. ఈ వేడుకలలో ఎం.హను మంతరావు, దేవాదాయ ధర్మాదాయ శాఖ దంపతులు, ఆలయ అనువంశిక ధర్మకర్త సింహమూర్తి, కార్యనిర్వహణాధికారి భాస్కరరావు, ఉప కార్య నిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా నాగేల్లి పట్నం అగ్నిగుండాలు

*చొప్పదండి ప్రభాతవార్త:*

కరుమ యాదవుల ఆరాద్య దైవం బీరప్ప దేవునికి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించుకునే బీరప్ప మహంకాళి ఉత్సవాల్లో భాగంగా బుధవారం చొప్పదండి పట్టణంలోని బీరప్ప ఆలయంలో అత్యంత వైభవంగా నాగెల్లి పట్నం ఘనంగా నిర్వహించారు. బీరప్ప, మహంకాళి, కామారతి వేషదారణలతో కుల పెద్దలు అలరించారు. ఈ మేరకు ఈనెల 16న బోనాలతో ప్రారంభమైన బీరప్ప ఉత్సవాల్లో పాలాబిషేకం, గంగాబోనం, వీరగంధాలు, సుంకుపట్టుట, పెద్దబోనం,లగ్గం పట్నం, జోగు తిరుగుట, బోనాలు, నాగెల్లి పట్నం, ఉత్సవాలు ఇప్పటివరకు అత్యంత వైభవంగా కన్నుల పండుగ పెద్ద ఎత్తున కుల బాందవులు తరలిరాన్ని అంబరాన్ని అంటిన సంబరాలతో బీరప్ప ఉత్సవాలు జరిగాయి. వారం రోజులపాటు ఆలయ అవరణలో చలువ పందిళ్లు వేయగా వివిధ వేషాదారణలతోఒగ్గు కళాబృందం బీరప్ప కథను చెప్పడంతో మహిళలు పెద్ద ఎత్తున కథను విని అలరించారు. ఈ కార్యక్రమరంలో నిర్వాహక కమిటి సభ్యులు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## అక్రమ మట్టి తరలిస్తున్న 8 లారీలు సీజ్

– తహశీల్దార్ పడిగల రాజ్‌కుమార్

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*

పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం నుంచి నిత్యం ఎలాంటి అనుమతులు లేకుండా పగలు రాత్రి అనే తేడా లేకుండా కోట్లాది రూపాయల మట్టిని తరలిస్తున్నారన్న సమాచారంతో మధ్యాహ్నం రాఘవాపురం సమీపంలో పెద్దపల్లి తహశీల్దార్ తన సిబ్బందికి సమాచారం అందడంతో హుటాహుటిన రాఘవాపురం చేరుకొని ఎనిమిది అక్రమ మట్టి తరలింపు టిప్పర్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్య మౌఖిక ఆదేశాల మేరకు అక్రమంగా మట్టి తరలిస్తున్న తిప్పర్లను అదుపులోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. అక్రమంగా మట్టి తరలిస్తూ పట్టుబడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, శిక్ష తప్పదని అన్నారు. వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. పెద్దపల్లి రెవెన్యూ సిబ్బంది, ఆర్ఐలు నవీన్ రావు పాల్గొన్నారు. కమాన్‌పూర్ మండల కేంద్రం నుంచి ప్రతి నిత్యం పగలు రాత్రి తేడా లేకుండా నిర్భయంగా అక్రమంగా మట్టి తరలిస్తున్న 8 టిప్పర్లు ఎక్కడ నుంచి ఎక్కడికి మట్టి సరఫరా చేస్తున్నారనే విషయంపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు చేపడుతామని తహశీల్దార్ తన కార్యాలయంలో వార్త ప్రతినిధి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.



# గణనీయంగా పడిపోతున్న విద్యార్థుల సంఖ్య

**గందరగోళానికి గురవుతున్న అధ్యాపక బృందం**

**గుడ్లప్పగించి చూస్తున్న జిల్లా అధికార యంత్రాంగం**









**భువనగిరి, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఒకవైపు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మెరుగైన విద్యాభోధన అందించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి మౌళిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుడుతున్నా విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు గణనీయంగా పడిపోతుంది. జిల్లాలో ఏ గ్రామంలో చూసినా 10 నుంచి 20 మంది విద్యార్థులతో ప్రభుత్వ పాఠశాలలో విద్యాభోధన జరుగుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ప్రభుత్వం ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాభోధన జరిగేలా కోట్లాది రూపాయలు వెచ్చించి మరమ్మత్తు పనులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టినా ఆశించిన స్థాయిలో క్షేత్రస్థాయిలో అటువంటి వాతావరణం కనిపించకపోతుండడంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యాభోధన చేస్తున్న విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇదిలా యాదాద్రి భువనగిరి జిల్లాలో 673 పాఠశాలలో 51,848 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు అధికారులు గణంకాలు వెల్లడిస్తున్నాయి. వాస్తవంగా జిల్లా పరిధిలో 712 స్కూల్స్ ఉండగా అందులో 418 ప్రాథమిక, 68 ప్రాథమికోన్నత, 163 ఉన్నత పాఠశాలలు, 11 కేజీబీవీ పాఠశాలలతో పాటు 7 మోడల్ స్కూల్స్ కొనసాగుతున్నాయి. విద్యార్థులకు విద్యాభోధన చేసేందుకు జిల్లాలో 3465 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహించాల్సి ఉండగా కేవలం 2815 మంది ఉపాధ్యాయులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా రోజు రోజుకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల గణంకాలు పూర్తిగా పడిపోవడమే కాకుండా కొన్ని గ్రామాల్లో విద్యార్థులు లేకపోవడంతో యాదాద్రి జిల్లాలో 11 పాఠశాలలను ఈ ఆర్థిక సంవత్సరంలో మూసి వేశారు. ఇదిలా ఉండగా .. నల్గొండ జిల్లాలో 274 పాఠశాలలు విద్యార్థులు లేక మూతబడ్డట్లు తెలుస్తుంది. ఇందులో 10 మంది లోపు 119 పాఠశాలలు ఉన్నట్లు సమాచారం. అదే సూర్యాపేట జిల్లాలో 80 పాఠశాలలు మూతపడ్డట్లు తెలుస్తుంది. 10 మంది లోపు 131 పాఠశాలలు ఉన్నట్లు అధికారుల గణంకాలు వెల్లడిస్తున్నారు. యాదాద్రి జిల్లాలో 10 మంది విద్యార్థులలోపు 29 పాఠశాలలు ఉన్నట్లు జిల్లా అధికారుల గణంకాలు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మెరుగైన విద్యాభోధన జరుగుతున్నట్లు ప్రభుత్వం ఆర్భాట ప్రచారం చేసుకుంటుంది తప్ప క్షేత్రస్థాయిలో మాత్రం ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో అందుకు భిన్నమైన వాతావరణం కనిపిస్తుంది. ఏ ప్రభుత్వ పాఠశాలలో చూసిన మంచినీటి సౌకర్యం కరువు అవ్వడంతో పాటు బాలబాలికల మూత్రశాలలు, మరుగుదొడ్లు కరువు అవ్వడంతో అనతికాలంలోనే మరమ్మత్తులు చేసిన నిరుపయోగంగా మారడమే కాకుండా దుర్గంధం వెదజల్లుతుంది. దీనికన్నిటికి ప్రధాన కారణం ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ ఆవరణాన్ని శుభ్రం చేయడంతో పాటు







అటు టాయిలెట్, బాత్రూంలను శుభ్రం చేసే స్కావెంచర్‌లను తొలగించడమే ఇందుకు ప్రధాన కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వం ఒకవైపు పాఠశాలల్లో నెలకొన్న మౌళిక సదుపాయాల కల్పన నిమిత్తం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగా తూతూ మంత్రంగా అభివృద్ధి పనులు చేపడుతూ చేతులు దులుపుకుంటున్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇప్పటికే 11 పాఠశాలలు విద్యార్థులు లేకపోవడంతో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన పక్కా భవనాలు నిరూపయోగంగానే దర్శనమిస్తున్నాయి. ఇదే పరిస్థితి నల్గొండ, సూర్యాపేట జిల్లాలో నెలకొంది. ప్రభుత్వం పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మౌళిక సదుపాయాల కల్పనతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంను విద్యాభోధన చేపట్టాల్సి ఉండగా క్షేత్రస్థాయిలో అటువంటి వాతావరణం కనిపించడం లేదు. ఏ ప్రభుత్వ పాఠశాలను చూసినా సిమెంట్ పెచ్చులు ఊడిన పాఠశాలల పైకప్పులు భవనాలు, కిటికీలు, ధరవాజులు లేని తరగతిగదులతో పాటు కరెంటు సౌకర్యం లేని పాఠశాలలు యాదాద్రి జిల్లాలో అనేకం ఉండడంతో గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజానీకం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి మొగ్గు చూపడం లేదు. అదే ప్రైవేటు పాఠశాలలో ఆహ్లాదకరమైన విద్యాభోధన చేయడంతో పాటు విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించడంలో ముందు వరుసలో ఉంటుండడంతో అప్పుసప్పు చేసి గ్రామీణ ప్రాంతంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌళిక సదుపాయాల కల్పనలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాభోధన జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు చేరకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు గ్రామాల్లోని స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం స్వచ్ఛంద సంస్థల సేవలు ఏ మేరకు వినియోగించుకుంటారో వేచి చూడాల్సిందే.

# 13 మంది ఓపిఓల సస్పెన్షన్

కలెక్టర్ వెంకట్రావు



**ప్రభాతవార్త, సూర్యాపేట:** ఎమ్మెల్సీ ఎన్నికల శిక్షణ తరగతులకు రాని 13 మంది ఓపిఓలను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలపై ఓపిఓలకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు నిర్లక్ష్యంగా వ్యవహించి రాని 13 మంది ఓపిఓలను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యా సంబంధిత శాఖలకు చెందిన జిల్లా అధికారులు వివరణ సమర్పించవలసిందిగా కలెక్టరన ఆదేశించారు. శిక్షణ తరగతులు హాజరుకాని 13 మంది ఓపిఓలను ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే

**భువనగిరి ప్రభాతవార్త:** ఈనెల 27వ తేదీన వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ రోజున ఓటర్లు పూర్తి అవగాహనతో తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే కోరారు. ఓటర్లు ఓటు వేసే సందర్భంలో చేయదగినవి, చేయకూడని అంశాలపై ఆయన వివరంగా తెలియజేశారు. ఓటర్లు వారు ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా బ్యాలెట్ పేపర్‌తో పాటు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన వాయిలెట్ స్కెచ్ పెన్‌ను మాత్రమే ఉపయోగించాలన్నారు. ఓటరు ఓటు వేసేందుకు ఎంచుకున్న అభ్యర్థికి ఎదురుగా 1, లేదా 2, లేదా 3, 4 ప్రాధాన్యత క్రమంలో మాత్రమే అంకెల రూపంలో పేర్కొనాలన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు కింద 1వ అంకెను, ఒక అభ్యర్థికి ఎదురుగా ఉన్న స్థలంలో మాత్రమే మార్కు చేయవలసి ఉంటుందన్నారు. ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ, బ్యాలెట్ పేపర్‌లో పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3 వంటి అంకెల రూపంలో మాత్రమే ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయాలన్నారు. ఓటర్లు ఓటు వేసేటప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా భారతీయ సంఖ్యలైన 1,2,3 మార్క్ చేయాలన్నారు.



### ఓటర్లు ఓటు వేసేటప్పుడు చేయకూడని అంశాలు

బ్యాలెట్ పేపర్‌పై ఇద్దరు అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు 1వ సంఖ్య ఇవ్వకూడదని, బ్యాలెట్ పేపర్‌పై సంతకం చేయడం, లేదా ఇనిషియల్ వేయటం, పేరు, అక్షరాలు వంటివి రాయకూడదన్నారు. ఓటరు బ్యాలెట్ పేపర్‌పై 1,2,3,4,5 సంఖ్యల రూపంలో మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ఓటరు బ్యాలెట్ పేపర్‌పై పదాల రూపంలో, వన్, టూ, త్రీ అని ప్రాధాన్యత రాయకూడదన్నారు. బ్యాలెట్ పేపర్‌పై రైట్ మార్క్ టిక్ చేయడం లేదా ఇంటు మార్కు పెట్టడం వంటివి సైతం చేయకూడదన్నారు. ఒకే అభ్యర్థికి రెండు ప్రాధాన్యతలు ఇవ్వకూడదని, ఉదాహరణకు ఒకే అభ్యర్థికి 1,2 సంఖ్యలు వేయకూడదన్నారు. బ్యాలెట్ పేపర్స్‌పై అభ్యర్థికి కేటాయించిన స్థలంలో మాత్రమే 1,2,3 అంకెలు వేయాలన్నారు. అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులకు వర్తించేలా నంబర్ మార్కు చేయకూడదన్నారు. ఈ విషయంలో దృష్టిలో ఉంచుకొని ఎంఎల్‌సీ ఎలక్షన్‌లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.